


# విశ్వంవాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 145 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


## మహాశివుని ఆశీస్సులతో
# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ఆధ్యాత్మిక కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం
- టెంపుల్ టూరిజంలో ఏపీకి తిరుగులేదు
- దేవాలయాల పరిరక్షణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- ప్రతి గుడిలో నిత్య దీపారాధన, నైవేద్యం మా సంకల్పం
- రాజధాని అమరావతి ప్రతిష్ట ప్రపంచ స్థాయికి చేరాలి
- మహాటీవీ నిర్వహించిన శివోహం కార్యక్రమలో సీఎం చంద్రబాబు





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవాలయాల పరిరక్షణపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టిందని, రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార ఆలయ ప్రాంగణంలో మహాటీవీ నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై చేపట్టిన పూజా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శివోహం కార్యక్రమాన్ని మిగతా .. 2లో..

## చంద్రబాబు అనుభవం, ఆలోచనలే
# రాష్ట్రానికి ఆర్థిక వనరులు
### మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**కోటప్పకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. త్రికుటేశ్వరస్వామిని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లా రావు దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన శిబిరాలు, విద్యుత్ ప్రభలను ప్రారంభించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ ప్రధాన ఆలయాలను టెంపుల్ టూరిజం కేంద్రాలుగా మార్చాలని సీఎం ఆలోచిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు మిగతా .. 2లో..

## సామాన్యుల కోసమే
# 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్'
### భారత ప్రధాని నరేంద్ర మోదీ




**విశ్వం వాయిస్ న్యూస్ :** గడిచిన దశాబ్ద కాలంగా రక్షణ రంగంలో తీసుకువస్తున్న సంస్కరణల ప్రయోజనాలు ఆపరేషన్ సిందూర్ సమయంలో స్పష్టంగా కనిపించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ ఎప్పుడూ సంసిద్ధతతో ఉండాలన్న ఆయన.. రక్షణ రంగాన్ని ఆధునికీకరించడంతోపాటు స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన మోదీ.. అనేక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

**వాణిజ్య ఒప్పందాలతో ప్రయోజనం..**

యూపీఏ ప్రభుత్వ హయాంలో వాణిజ్య చర్చలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వారి ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేని కారణంగా విదేశాలతో విశ్వసనీయతతో కూడిన చర్చలు జరపలేక పోయారన్నారు. తద్వారా ఏ చర్చలనూ మిగతా .. 2లో..

# అమెరికాలో అదృశ్యమైన భారత విద్యార్థి మృతి



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలో భారత్‌కు చెందిన విద్యార్థి సాకేత్ శ్రీనివాసయ్య అదృశ్యమైన సంగతి తెలిసిందే. తాజాగా అతడు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బెంగళూరుకు చెందిన సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. ఫిబ్రవరి 9 నుంచి అతడు మిగతా .. 2లో..

## 'వికసిత్ భారత్' నిర్మాణానికి
# ఏపీ బడ్జెట్ పునాది
### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు. "శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్. సంపద సృష్టి, అభివృద్ధి, మిగతా .. 2లో..

## జనసేన భావజాలాన్ని
# అర్థం చేసుకుని పనిచేయాలి
### జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారు తమకు ముఖ్యమని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీనికోసం పవన్ రూ. 2కోట్ల విరాళం అందించి తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జనసేన భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని.. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి. అలా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకునేవారిని 'ఉద్యమి'గా పిలుస్తాం. పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించేవారిని 'సాధక్'గా.. ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమవంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మిగతా .. 2లో..

## గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు..
# డీఎంకే నేతకు మూడేళ్ల జైలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో డీఎంకే నేత శివాజీ కృష్ణమూర్తికి మూడేళ్ల జైలు శిక్ష పడింది. గవర్నర్‌తో పాటు భాజపా నేత ఖుష్బూ, అన్నాడీఎంకే నేతలపై గతంలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ జైలు శిక్షతోపాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ చెన్నైలోని ఎగ్మోర్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది. 2023లో మిగతా .. 2లో..

## అమరావతి, పోలవరం
# పూర్తికావాలి

- త్రికోటేశ్వరుడికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- కోటప్పకొండపై వైభవంగా శివరాత్రి వేడుకలు



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి పురస్కరించుకుని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శివనామస్మరణతో మార్మోగింది. శనివారం రాత్రి ఒంటి గంటకు బిందెతీర్థంతో తొలిపూజ ప్రారంభమైంది. అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, మిగతా .. 2లో..

## కోటప్పకొండపై
# భారీగా నిలిచిన ట్రాఫిక్



**పల్నాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండకు భక్తులు పోటెత్తారు. దీంతో ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఘాట్ రోడ్డులో బస్సు ఆగిపోవడంతో... కొండపై నుంచి కింది వరకు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ మిగతా .. 2లో..

## రైతులకు ద్రోహం చేస్తున్నట్లే
# ట్రేడ్ డీల్‌పై ప్రధానికి రాహుల్ ప్రశ్నలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారతీయ రైతులు మోసపోవడాన్ని కళ్లారా చూస్తున్నామని, దేశ వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తోందని ఉద్ఘాటించారు. ఇది తాత్కాలిక అంశం కాదని, రైతుల భవిష్యత్తుకు సంబంధించిందన్న ఆయన.. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఐదు ప్రశ్నలు సంధించారు.

**చమురు కొనుగోళ్లు.. రాజకీయ ఒత్తిళ్ల పనిచేయవు: జైశంకర్**

డీడీజీ (డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్) దిగుమతి చేసుకోవడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి చేసిన అమెరికన్ మొక్కజొన్న నుంచి తయారైన దాణాను భారతీయ మిగతా .. 2లో..

# మేం పాలకులం కాదు.. సేవకులం : సీఎం రేవంత్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** తాము పాలకులం కాదు.. సేవకులమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు సేవ చేయడానికి తమకు అవకాశమిచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి తండాలోని పాఠశాల భవనాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. ప్రభుత్వం వద్ద భూములు లేవని.. సంక్షేమంతో పాటు విద్య ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. చదువుతో కీలక పదవులు వస్తాయన్నారు. "నేనెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదు. ఎస్సీ వర్గీకరణ చేసి

# పేలుళ్ల కోసం 'అన్సార్ ఇంటీరియం'
### డాక్టర్ టెర్రర్‌లో మరో కోణం..



**విశ్వం వాయిస్ న్యూస్ :** దిల్లీ ఉగ్రపేలుడు కేసులో తవ్వేకొద్దీ కొత్త కోణాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రడాక్టర్లు అందరూ కలిసి ఏకంగా 'అన్సార్ ఇంటీరియం' పేరిట కొత్త టెర్రరిస్టు సంస్థనే ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. వాస్తవానికి ఈ డాక్టర్లు మొత్తం చాలాకాలం క్రితమే ర్యాడికలైజ్ అయ్యారు. అప్పట్లో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ముజమ్మిల్ గన్నీ, ఉమర్ నబీ, ఆదిల్, ముజఫర్ మౌల్వీ ఇర్ఫాన్, మిగతా .. 2లో..

## 'కోవా బన్' వలీకి
# అండగా నిలిచిన నాగబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబాన్ని పోషించేందుకు కోవా బన్ అమ్ముకుంటున్న సాధారణ పౌరుడు వలీని కొందరు పనిగట్టుకొని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని శాసనమండలి సభ్యుడు, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. కొందరి అత్యుత్సాహం వల్ల ఇవాళ ఓ కుటుంబం పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చిరు వ్యాపారులు మన దేశంలో కోట్ల మంది ఉన్నారని, చేతనైతే వాళ్లకు చేయూత నివ్వాలి తప్ప.. ఆరోపణలతో కడుపు కొట్టడం సరికాదన్నారు. న్యాయబద్ధంగా, మిగతా .. 2లో..

## నేడు ఏపీలో
# బిల్ గేట్స్ పర్యటన

- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో కీలక అంశాలపై గేట్స్ చర్చలు
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారంపై ప్రధానంగా దృష్టి
- ఆర్‌టీజీఎస్ కేంద్రం, ఉండవల్లి పొలాలను సందర్శించనున్న బిల్ గేట్స్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును విస్తరించనున్న ప్రభుత్వం



**విశ్వం వాయిస్ న్యూస్ :** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. బిల్ గేట్స్ సోమవారం మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### మహాశివుని ఆశీస్సులతో
## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

నిర్వహించిన మహాన్యూస్ సీఎండీ మారెళ్ల వంశీకృష్ణ, సిబ్బంది, నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దేవతల రాజధాని, ప్రజా రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం. పరమశివుడు చీకట్లు తొలగించి వెలుగులు ప్రసాదిస్తాడు. శివారాధనే ముక్తికి దగ్గర దారి. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. నేడు అమరావతి నిర్మిస్తున్నాం. అమరావతి భావితరాలకు ఆదర్శ నగరంగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి కీర్తి ప్రతిష్టలు పెంచుతుంది. రాష్ట్రం బాగుండాలని, సకాలంలో పోలవరం పూర్తి, నదుల అనుసంధానం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం సహా సంపద సృష్టించి దాన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తిరిగి పేదలకు అందేలా దీవించమని ఆ పరమశివుడిని ప్రార్థిస్తున్నాను. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలన, అందరికీ సమాన అవకాశాలు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఏపీ అంటే క్వాంటమ్ వ్యాలీ, డేటా సెంటర్ , ఐటీ హబ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ. సంపద సృష్టించాలంటే టెక్నాలజీ అవసరం. ఆనాడు హైదరాబాద్ లో ఐటీని ప్రమోట్ చేయడానికి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ను తీసుకొచ్చాను. నేడు ఏఐ, క్వాంటమ్ వచ్చాయి. 16వ తేదీన బిల్ గేట్స్ మన అమరావతి వచ్చి మరింత చేయూత అందిస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

**టెంపుల్ టూరిజంలో భాగంగా ఆలయాల అభివృద్ధి**

ఏపీని టెక్నాలజీలోనే కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగానూ అభివృద్ధి చేస్తున్నాం. ఆలయాలు, పుణ్యక్షేత్రాలకు మన రాష్ట్రం ప్రసిద్ధిగాంచింది. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకేచోట కొలువైన శ్రీశైల పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం అదృష్టం. పంచారామాలు, శ్రీకాళహస్తి, లేపాక్షి, ద్రాక్షారామం, మహానంది, శ్రీముఖ లింగం, కోటప్పకొండ వంటి ఆలయాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. దేవాలయాల సంరక్షణ, నిర్వహణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఆలయంలోనూ నిత్య దీపారాధన, నైవేద్యం పెట్టాలనేది మా విధానం. దేవాలయాల పవిత్రత, భక్తుల విశ్వాసం పెరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అలాగే భక్తుల మనోభావాలు, సెంటిమెంట్లను గౌరవిస్తాం. ఇటీవల కాలంలో ఆలయాలు, జాతరలకు భక్తుల రద్దీ పెరిగింది. స్త్రీ శక్తి ద్వారా ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడంతో దేవాలయాలకు వెళ్లే మహిళల సంఖ్య పెరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేను ప్రాణదానం, శ్రీవారి సేవ కార్యక్రమాలు ప్రారంభించాను. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధాని సహా గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల దేవాలయాలు నిర్మించాలని తలపెట్టాం. ముఖ్యమంత్రిగా గోదావరి, కృష్ణా పుష్కరాలను మూడోసారి నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం**

ప్రజల్లో ఆధ్మాత్మిక చైతన్యం తీసుకురావడంతో పాటు, తెలుగు నేలపై భక్తి ఉద్యమం నడుపుతున్న మహాటీవీ సీఎండీ వంశీకృష్ణను అభినందిస్తున్నాను. గతేడాది ఇదే ప్రాంతంలో శివోహం ఆ తర్వాత కాకినాడలో సీతారాముల కల్యాణం, హైదరాబాద్ గచ్చిబౌలిలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ, మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## రాష్ట్రానికి ఆర్థిక వనరులు

అనుభవం, ఆలోచనలే రాష్ట్రానికి గొప్ప ఆర్థిక వనరులనిచెప్పారు. విద్యాశాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు యువతకు గొప్ప ఫలితాలనిస్తాయన్నారు.

## ఏపీ బడ్జెట్ పునాది

సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ అన్నారు.

## భారీగా నిలిచిన ట్రాఫిక్

దేదీప్యమానంగా వెలుగొందుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరాగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలు శివ నామస్మరణతో మార్మోగాయి. వందల ఏళ్ల నాటి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొండకు వచ్చిన భారీ విద్యుత్తు ప్రభలు కోటి కాంతులతో కనువిందు చేశాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే ప్రారంభమైన భక్తుల రద్దీ కొనసాగుతోంది.

## అండగా నిలిచిన నాగబాబు

నాణ్యమైన చిరుతిండి పదార్థాలు విక్రయించే చిరు వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిరు వ్యాపారులు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు ఫుడ్ సేఫ్టీ అథారిటీలు ఉన్నాయని, ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలే తప్ప.. ఓ నిరుపేదను అవమానించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఇటీవల మేడారం జాతరలో కర్నూలుకు చెందిన వలీ.. రూ.10కే కోవాబన్ను విక్రయిస్తుండగా.. కొందరు వ్యక్తులు అత్యుత్సాహంతో అతడిని ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ కుటుంబం వ్యాపారం చేసుకునేందుకు భయపడుతోందని, ఈ నేపథ్యంలో వారిలో ధైర్యాన్ని నింపేందుకు వలీని పిలిపించి మాట్లాడానని నాగబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్'

పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. తమ హయాంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూకే, ఈయూ, అమెరికాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలతో ఎంఎస్ఎంఈలకు ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. ముఖ్యంగా కార్మిక ఆధారిత రంగాలకు లబ్ధి చేకూరిందని, ఆయా దేశాలకు తక్కువ సుంకాలతోనే ఎగుమతులు చేసుకునే వీలు కలిగిందన్నారు.

**రైతులకు ద్రోహం చేస్తున్నట్లే! - ట్రేడ్ డీల్‌పై ప్రధానికి రాహుల్ ప్రశ్నలు**

**రక్షణ రంగానికి పెద్దపీట..**

అంతర్జాతీయంగా భారత్ అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న దృష్ట్యా ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వానికి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే తాజా బడ్జెట్‌లో ఈ రంగానికి రూ.7.85లక్షల కోట్లు కేటాయించామన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల పథం సామాన్య పౌరులకు భారీ స్థాయిలో ప్రయోజనం చేకూరుస్తోందని చెప్పారు. రాబోయే దశాబ్దం పాటు నిర్మాణాత్మక సంస్కరణలు, లోతైన ఆవిష్కరణలు, పాలనను మరింత సరళీకరించడం.. ఈ మూడు ముఖ్యమైన సంస్కరణలనే ప్రధానంగా కొనసాగిస్తామన్నారు.

**మహిళలే కీలకం..**

'వికసిత్ భారత్' సృష్టించడంలో మహిళలు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారిని శక్తిమంతం చేస్తాయని ప్రధాని మోదీ అన్నారు. అంతరిక్షం, స్టార్టప్ వంటి అనేక రంగాల్లో వీరు గొప్ప ప్రభావాన్ని చూపిస్తున్నారని గుర్తు చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్వల్పకాలిక ప్రజాదరణ పథకాల జోలికి వెళ్లలేదని.. ఉద్యోగాల కల్పన, సుస్థిరాభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాల కోసమే భారీగా కేటాయింపులు చేశామని అన్నారు.

## అమెరికాలో అదృశ్యమైన భారత విద్యార్థి మృతి

కన్పించకుండా పోయాడు. చివరిసారిగా క్యాంపస్‌కు దగ్గరగా ఉన్న లేక్ అంజా సమీపంలో కనిపించినట్లు నిర్ధారించారు. సాకేత్ స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా.. అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్‌ను అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే అక్కడ అతడి మృతదేహం లభ్యమైంది. సాకేత్ మృతిపై భారత రాయబార కార్యాలయం విచారం వ్యక్తం చేసింది. అతడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. ఈ క్లిష్ట సమయంలో సాకేత్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని పేర్కొంది.

## అర్థం చేసుకుని పనిచేయాలి

మేథా సహాయ సహకారాలు అందించేవారిని 'ప్రదాత'గా వ్యవహరిస్తాం. 150 మందితో పార్టీని ప్రారంభించాం. 2021లో మొదటి విడత 90వేల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశాం. ఎన్నికలకు ముందు ఆ సంఖ్య 6 లక్షలు.. ఆ తర్వాత 12.98లక్షలకు చేరింది. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవారి నుంచి చదువుకున్న ఎంతోమంది ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారు" అని పవన్ వివరించారు.

## డీఎంకే నేతకు మూడేళ్ల జైలు

రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో కొన్ని అంశాలను చదవకపోవడాన్ని తప్పుబడుతూ.. కృష్ణమూర్తి అవమానకరమైన వ్యాఖ్యలు చేసినట్లు గవర్నర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఆయన వీడియో వైరల్‌గా మారడంతో అప్పట్లోనే పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుపై విచారణ చేపట్టిన న్యాయస్థానం డీఎంకే నేతకు జైలు శిక్ష విధించింది.

## అమరావతి, పోలవరం పూర్తికావాలి

పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు లక్షలాది మంది తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మూడువేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య విద్యుత్తుశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ త్రికోటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే అరవిందబాబు వెండి ప్రభను అందజేశారు. వారి వెంట హోంమంత్రి అనిత, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, దర్శి తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి ఉన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తికావాలని, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి ఉండేలా స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు. కోటప్పకొండ త్రికోటేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హోంమంత్రి అనిత అన్నారు.

### రైతులకు ద్రోహం చేస్తున్నట్లే
## ట్రేడ్ డీల్‌పై ప్రధానికి రాహుల్ ప్రశ్నలు

పశువులకు తినిపించడం కాదా? ఇది మన పాల ఉత్పత్తి అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా?

జన్యుమార్పిడి చేసిన సోయాబీన్ ఆయిల్‌ను అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న సోయాబీన్ రైతులపై ప్రభావం పడదా?

మీరు చెబుతున్న ఆ 'అదనపు ఉత్పత్తులు' అంటే ఏమిటీ..? కాలక్రమేణా పప్పుధాన్యాలతోపాటు ఇతర అమెరికన్ పంటల దిగుమతులకు ద్వారాలు తెరవడమేనా?

వాణిజ్యేతర అడ్డంకులను తొలగించడం అంటే ఏమిటీ? జన్యుమార్పిడి పంటలపై తన వైఖరిని మార్చడం, ధాన్యం సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర లేదా బోనస్‌లను తగ్గించడంపై భవిష్యత్తులో భారత్ ఒత్తిడిని ఎదుర్కోనుందా?

ఒకసారి ద్వారాలు తెరిచిన తర్వాత వీటిలో మరిన్ని పంటలను చేర్చకుండా ఎలా ఆపగలం? వీటికి ఏమైనా రక్షణ చర్యలు ఉన్నాయా? లేదా ఇలాగే ప్రతి ఒప్పందంలో మరిన్ని పంటలను ఈ జాబితాలో చేరుస్తారా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

ఇది తాత్కాలిక అంశం కాదని, రైతుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని రాహుల్ పేర్కొన్నారు. భారత వ్యవసాయ రంగంపై మరో దేశం పట్టును సాధించేందుకు అనుమతి ఇస్తున్నామా? అని ఈ సందర్భంగా అనుమానం వ్యక్తం చేశారు.

## మేం పాలకులం కాదు.. సేవకులం : సీఎం రేవంత్

ఆయా వర్గాలకు మేలు చేశాం. వివిధ వర్గాలను పరిపాలనలో భాగస్వాములను చేయాలనే ఆలోచన నాది. రాష్ట్రంలో ఎస్సీలు 17 శాతం ఉంటే.. మా ప్రభుత్వంలో 30 శాతం ఉన్నారు. దళితులకు స్పీకర్, మంత్రి పదవులు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్ష నేతలు ప్రజలను నిందిస్తున్నారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' వ్యాఖ్యలను వక్రీకరించారు. పురపాలక మంత్రిని కూడా నేనే కాబట్టి గెలుపు.. ఓటమి.. అన్నింటికీ బాధ్యత తీసుకుంటానని చెప్పా. ఈ ఎన్నికల్లో ప్రతి ఫలితం నా పనితనానికి గీటురాయి"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పేలుళ్ల కోసం 'అన్సార్ ఇంటీరియం'

కారీ ఆమిర్ , తౌఫిల్ గాజి కలిసి ఏప్రిల్ 2022లో శ్రీనగర్‌లో సమావేశమయ్యారు. అదే సమయంలో వారు అన్సార్ ఇంటీరియం అనే సంస్థను ప్రారంభించారు. దీనికి ఆదిల్ చీఫ్‌గా నియమితులయ్యారు. మౌల్వీ ఇర్ఫాన్‌కు డిప్యూటీగా బాధ్యతలు అప్పగించారు. ఎవరెవరు ఏమి చేయాలనేది కూడా ముందే నిర్ణయించుకొని.. బాధ్యతలను పంచుకొన్నట్లు అరెస్టైన ఉగ్ర డాక్టర్లు వెల్లడించారు. వీరు ఆపరేషనల్ కోడ్స్ కూడా సిద్ధం చేసుకొన్నారు. ఉమర్ సమన్వయకర్త బాధ్యతలు తీసుకోగా.. గన్నీ ఫైనాన్స్, కొనుగోళ్ల విభాగాలను చూసేవాడు. ఈ గ్రూప్ 2023లో పేలుళ్లకు అవసరమైన మెటీరియల్, ఎరువులను సోహ్నా నుంచి కొనుగోలు చేసింది. ఇక ఉమర్ సూచనల మేరకు ఫరీదాబాద్‌లోని ఓ కెమికల్ షాప్ నుంచి పొటాషియం నైట్రేట్‌ను తెప్పించారు. ఇక ఉమర్ ఆన్‌లైన్ వీడియోలు చూసి ఐఈడీలను తయారు చేయడం నేర్చుకొన్నట్లు ఇంటరాగేషన్‌లో తేలింది. ఆదిల్ దక్షిణ కశ్మీర్‌కు చెందిన డానిష్‌ను అల్‌ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చి ఉంచాడు. అతనితో ఆత్మాహుతి దాడి చేయించాలని ఉమర్ యోచించాడు. కానీ, చివరి నిమిషంలో వెనక్కి తగ్గాడు. ఈ ఉగ్రడాక్టర్ల గ్రూపులో ఉమర్ అత్యధికంగా ర్యాడికలైజ్డ్ అయిన వ్యక్తి. దిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో లేదా.. ఏదైన కీలక ప్రార్థనా మందిరం వద్దగానీ అత్యంత శక్తిమంతమైన కారుబాంబును పేల్చాలని కుట్రపన్నినట్టు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. శ్రీనగర్ పోలీసులు ఈ సంస్థ గుట్టు రట్టు చేయడంతో.. ఉమర్ ఒక్కసారి తీవ్ర ఆందోళనలకు గురయ్యాడు. దీంతో దిల్లీలో పేలుడుకు పాల్పడి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇతడు 2016, 2018లో ఉగ్ర సంస్థల్లో చేరేందుకు విఫల యత్నం చేసినట్టు సమాచారం.

## బిల్ గేట్స్ పర్యటన

సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్యాల సాధనకు చేపట్టిన సంస్కరణలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య, మెడ్‌టెక్, సంజీవని వంటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్యంగా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును ప్రభుత్వం ఆయనకు ప్రత్యేకంగా వివరించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సమావేశాల అనంతరం, బిల్ గేట్స్ బృందం అమరావతిలోని ఉండవల్లి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహాయంతో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించనుంది.

## గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా


**విశ్వం వాయిస్ న్యూస్ :** అంతుచిక్కని రహస్యంగా మారిన గ్రహాంతరవాసులపై ఎన్నో ఊహాగానాలు వస్తుంటాయి. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువుల వంటి వాటితో అమెరికాలోని 'ఏరియా 51'కు బలమైన సంబంధాలున్నాయన్న ప్రచారమూ ఉంది. దీనిపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను ఏరియా 51లో అమెరికా నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని స్పష్టం చేశారు. దీనిని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు కూడా లేవన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తుండడంపై ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు.

**ఏమిటీ ఏరియా 51?**

అమెరికాలోని నెవాడలో ఉన్న 'ఏరియా 51' అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు ఆయుధాలు సహా పలు రకాల టెక్నాలజీలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లో ఏర్పాటు చేశారు. నెవాడ ఎడారిలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇది ఉంది. ఇక్కడ గతంలో లాక్‌హీడ్ మార్టిన్ యూ-2 నిఘా విమానాలను పరీక్షించారు. ఆ తర్వాత నుంచి పలు రహస్య ఫైటర్ జెట్ల పనితీరును ఇక్కడ అంచనా వేశారు. ఒకప్పుడు ఇక్కడ ఉపగ్రహ చిత్రాలు తీయడంపై నిషేధం ఉండేది. కానీ, ఇప్పుడు దానిని తొలగించారు.

## బంగ్లాలో కొత్త ప్రభుత్వం వేళ.. 'సారథి' పయనం ఎటు..?

**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తన క్యాబినెట్ కూర్పుపై ముమ్మర కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ఇప్పటివరకు బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక సారథిగా వ్యవహరించిన మహ్మద్ యూనస్ తదుపరి పయనం ఎటువైపు అనే విషయం ఆసక్తిగా మారింది. క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ఆయన, నూతన ప్రభుత్వంలో భాగస్వామి అవుతారా? ప్రత్యేక బాధ్యతలు అందుకుంటారా? అన్న విషయంపైనా చర్చ జరుగుతోంది. ఉద్రిక్తతల వేళ మాజీ ప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్ వీడిన తర్వాత.. 2024 ఆగస్టులో తాత్కాలిక ప్రభుత్వానికి సారథిగా (ముఖ్య సలహాదారు) మహ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. దేశం అత్యంత అస్థిర పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో ఓ ప్రభుత్వ సంరక్షకుడిగా కొనసాగిన ఆయన.. 18 నెలల పాటు తన విధులను నిర్వర్తించారు. ఎన్నికల నిర్వహణలోనూ కీలకంగా వ్యవహరించారు. ఇవే కాకుండా రాజకీయ వ్యవస్థలో సంస్కరణకు



శ్రీకారం చుట్టారు. ఒకే వ్యక్తికి ప్రధాని పదవిని రెండు పర్యాయాలకు పరిమితం చేయడం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, మహిళల ప్రాతినిధ్యం పెరుగుదల, ఎన్నికల సమయాల్లో తటస్థంగా వ్యవహరించే తాత్కాలిక ప్రభుత్వాల ఏర్పాటు సిఫార్సులను పొందుపరిచారు. ఈ రెఫరెండానికి సంబంధించి తాజా ఎన్నికల్లో మెజార్టీ ప్రజలు మద్దతు పలికారు.

**బంగ్లా అధ్యక్షుడు అవుతారా?**

బంగ్లాలో బీఎన్‌పీ చీఫ్ రెహమాన్ నేతృత్వంలో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో యూనస్‌కు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగా యూనస్‌కు ఉన్న బలమైన సంబంధాల కారణంగా అధ్యక్షుడిగా ఎంచుకునే అవకాశం ఉందని స్థానిక రాజకీయాలను విశ్లేషించే డేవిడ్ బెర్గ్‌మన్ అనే కాలమిస్ట్ అంచనా వేశారు. ప్రపంచ స్థాయిలో ఆయనకున్న గుర్తింపు మరో బంగ్లాదేశీ నేతకు లేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికే బీఎన్‌పీ, మహ్మద్ యూనస్ మధ్య చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. యూనస్ ప్రతినిధి మాత్రం వాటిని తోసిపుచ్చారు. ఆయనకు రాజకీయాలపై అంతగా ఆసక్తి లేదన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడిగా కొనసాగిన యూనస్ సేవలను తారిక్ రెహమాన్ ఉపయోగించుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా నూతన ప్రభుత్వానికి రాజకీయ లేదా ఆర్థిక అడ్వైజర్‌గా నియమించుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. భవిష్యత్తుపై ప్రస్తుతానికి యూనస్ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ.. బీఎన్‌పీ చేసే ప్రతిపాదనను అంగీకరించే అవకాశాలే ఎక్కువని తెలుస్తోంది.

# ఎడిటర్ వాయిస్

## జగన్ డెసిషన్ బూమరాంగ్ అవుతోందా?

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే వెనక్కి వెళ్ళారు అని అంటారు. మరి ఆ సంగతి పక్కన పెడితే అసెంబ్లీకి జగన్ ఆయన ఎమ్మెల్యేలు హాజరయ్యే విషయంలో మాత్రం పట్టుదలగానే ఉన్నారని అంటున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళ్తామని వైసీపీ అధినేత అంటున్నారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అలా లేవని అధికార పక్షం చెబుతోంది. దానికి ఎన్నో ఉదాహరణలు కూడా చూపిస్తోంది. అయితే దీని మీద న్యాయ పోరాటం చేస్తున్నామని వైసీపీ అంటోంది. ఈలోగా ఇరవై నెలలు గడచిపోయాయి. అంటే మూడవ వంతు అన్న మాట.

**ప్రజలు కోరుకునేది అదే :** నిజానికి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అసెంబ్లీకి తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. వారిని గెలిపించేది ప్రజలు ఎమ్మెల్యేగానే. వారు మంత్రి అవుతారా లేక ముఖ్యమంత్రి అవుతారా లేదా ప్రతిపక్ష నేత అవుతారా అన్నది ప్రజలు ఎవరూ ఆలోచించి ఓటేయరు. ఒక వేళ వారు కీలక స్థానాలలోకి వెళ్ళినా వారు ఆ ప్రాంతానికి ఎమ్మెల్యేగానే ఉంటారు. హోదా వల్ల వారికి అదనంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉండొచ్చు కానీ బేసికల్ గా అయితే తమ ఎమ్మెల్యే నియోజకవర్గం సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తారని ఓటేస్తారని వారు ఆశిస్తారు. మరి ఎమ్మెల్యేగా గెలిచిన వారు సభకు వెళ్లకపోతే ప్రజా తీర్పునకు మూల నిర్వచనానికీ కూడా విఘాతం కలుగుతుందని మేధావులు అంటున్నారు.

**అసెంబ్లీకి దూరం ఎందుకు :** వైసీపీ విషయానికి వస్తే తమకు అసెంబ్లీలో మాట్లాడటానికి మైక్ ఇవ్వరని అంటోంది. సభకు వస్తే తాము తప్పకుండా అవకాశం ఇస్తామని స్పీకర్ చెబుతూ వస్తున్నారు. మరి అది ఏమిటో తెలియాలీ అంటే తప్పకుండా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ వైసీపీ మాత్రం హాజరు కావడం లేదు. జగన్ వరకూ చూసుకుంటే ఆయన వెళ్లకపోయినా తన ఎమ్మెల్యేలను అయినా సభకు పంపించాల్సి ఉంది అని అంటున్నారు. ఇరవై నెలల కూటమి పాలనలో ఎన్నో ప్రజా సమస్యల మీద విపక్షంగా వైసీపీ ప్రశ్నించాల్సి ఉంది. అలా అసెంబ్లీ నుంచి ప్రశ్నిస్తే దానికి వచ్చే మైలేజ్ కానీ జనాల నుంచి వచ్చే స్పందన కానీ వేరు అని అంటున్నారు.

**అవమానాలు తప్పవా :** ఇక వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే అవమానిస్తారు అన్నది కూడా ఉంది. అలా అవమానిస్తే వాటిని ఫేస్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అంటున్నారు అపుడే జనంలో సానుభూతి అయినా పెరుగుతుంది అని అంటున్నారు. గతంలో చంద్రబాబుని వైసీపీ వారు నిండు అసెంబ్లీలో చేసిన కామెంట్స్ వల్లనే ఆయన సభకు ఇంకా రెండేళ్ళు సమయం ఉండగా నమస్కారం పెట్టి బయటకు వెళ్ళారు తిరిగి సీఎం అయ్యారు. అందువల్ల ఈ రోజు అవమానం రేపటి రోజున అధికారం అన్నది ఎన్నో సార్లు రుజువు అయింది. అయినా ప్రజల కోసం అవమానం పడతామని వైసీపీ నిర్ణయించుకుంటే ఆ లెక్కే వేరు అని అంటున్నారు.

**రాంగ్ అవుతోందిగా :** వైసీపీ సభకు దూరంగా ఉండడం రాంగ్ డెసిషన్ గానే అంటున్నారు. వైసీపీలోనూ దీని మీద అంతర్గతంగా మథనం జరుగుతోంది కానీ ఎవరూ బయటకు ఏమీ అనలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. రాజకీయాలు అన్నవి ప్రజలకు సంబంధించినవి. వాటిని ప్రజా కోణంలో నుంచే చూడాలి. వారి ఆలోచనలనే నాయకులు పరిగణనలోకి తీసుకోవాలి. ఆ విధంగా ఆలోచిస్తే వైసీపీ బంగారం లాంటి బడ్జెట్ సెషన్ అవకాశాలని వదులుకుంటోంది అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ పునరాలోచన చేస్తే బాగుంటుంది అన్న సూచనలు వెలువడుతున్నాయి. కానీ అలా జరుగుతుందా అంటే ఏమో వేచి చూడాల్సిందే.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

4 గ్రాముల బంగారం కోసం

## వృద్ధుడి దారుణ హత్య



**శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘటన**

**చిల్లకూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. పశువులను మేపేందుకు వెళ్లిన వృద్ధుడి చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని తస్కరించేందుకు గుర్తుతెలియని వ్యక్తులు ఆయన్ను దారుణంగా హతమార్చారు. పోలీసుల వివరాల మేరకు.. చిల్లకూరు మండలం నెలబల్లిరెట్టపల్లి గ్రామానికి చెందిన ఏడెం రమణారెడ్డి(84) పశువులను మేపుకొచ్చేందుకు రోజూ మాదిరిగానే ఓడూరు పరిధిలోని పొలాల్లోకి శుక్రవారం ఉదయం వెళ్లారు. సాయంత్రం పశువులు మాత్రమే ఇంటికి వచ్చాయి. రమణారెడ్డి రాకపోవడంతో పలు చోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం జామాయిల్ తోటలో ఆయన విగతజీవిగా పడి ఉండటాన్ని కొందరు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఏఎస్పీ సీహెచ్ సౌజన్య ఆధ్వర్యంలో పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి తలపై గాయం ఉండడం, చేతిలోని నాలుగు గ్రాముల బంగారు ఉంగరం మాయం కావడంతో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి బంగారం దొంగిలించినట్లు ప్రాథమికంగా వారు అంచనాకు వచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు.

## దిగుబడి రాక.. అప్పులు తీర్చలేక

**పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య**



**బేల, విశ్వం వాయిస్ న్యూస్ :** పంట దిగుబడి రాక.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఓ రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పాటన్ గ్రామానికి చెందిన గడ్డం రాంరెడ్డి(55) తనకున్న మూడెకరాల పొలంతో పాటు మరో 20 ఎకరాలు కౌలుకు తీసుకుని పలు రకాల పంటలను సాగు చేసేవారు. మూడేళ్లుగా పంటలు సరిగా పండక దిగుబడి రాక అప్పులు పేరుకుపోయాయి. సుమారు రూ.10 లక్షల వరకు అప్పులయ్యాయి. వాటిని ఎలా తీర్చాలో మార్గం కనిపించలేదు. ఇదే విషయాన్ని కుటుంబసభ్యులకు చెబుతూ.. బాధపడుతుండేవారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన రాంరెడ్డి.. శనివారం పశువుల పాకలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

## భార్యతో గొడవ.. కత్తెరతో పసికందు హత్య

**పోలీసుల అదుపులో నిందితుడు షాదాబ్ మహమ్మద్**



**విశ్వం వాయిస్ న్యూస్ :** రక్షించాల్సిన తండ్రే రాక్షసుడిగా మారాడు. భార్యతో జరిగిన చిన్న గొడవకు అభం శుభం తెలియని పసికందును బలి తీసుకున్నాడు. కన్నకూతురు అని కూడా చూడకుండా, అత్యంత కిరాతకంగా కత్తెరతో పొడిచి చిన్నారిని హతమార్చాడు. ఆపై తాను కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. దారుణమైన ఈ ఉదంతం రాజస్థాన్ రాజధాని నగరమైన జైపుర్‌లోని మాల్పురా గేట్ పోలీస్‌స్టేషను పరిధిలో జరిగింది. ఫిబ్రవరి 6న చిన్నారి హత్య జరగగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడు కోలుకున్న తర్వాత శుక్రవారం పోలీసులు అరెస్టు చేసినట్లు జైపుర్ ఈస్ట్ డీసీపీ సంజీవ్ నైన్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన షాదాబ్ మహమ్మద్ పుణెలో పనిచేస్తున్నాడు. అతని భార్య 8 నెలల కుమార్తె షెహనాజ్‌తో కలిసి జైపుర్‌లోని తన పుట్టింటికి వచ్చింది. ఆమె వచ్చిన రెండు రోజులకు ఫిబ్రవరి 6న పుణె నుంచి భర్త షాదాబ్ కూడా వచ్చాడు. అదేరోజు భార్యాభర్తల మధ్య గొడవ జరిగి.. దారుణానికి దారి తీసింది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## విద్యార్థిపై వార్డెన్ల దాష్టీకం..

**ముగ్గురిపై కేసు నమోదు – విద్యార్థి శరీరంపై వాతలు**



**ఖమ్మం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపరిచిన ముగ్గురు వార్డెన్లపై ఖమ్మం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా ఈదుల పూసపల్లికి చెందిన ఓ విద్యార్థి ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతు న్నాడు. వసతిగృహంలోనే ఉంటున్న ఆ విద్యార్థిని ఈ నెల 12న రాత్రి సమయంలో వార్డెన్లు రాకేశ్, కిరణ్, శివలు వేరే గదిలోకి తీసుకెళ్లి దాడి చేశారు. చేతులు, కర్రలతో విపరీతంగా కొట్టడంతో అతని వీపంతా వాతలు తేలాయి. విషయం ఎవరికీ చెప్పకుండా కట్టడి చేయడంతో బాలుడు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేకపోయాడు. బాధితుడి స్నేహితుడి ద్వారా సమాచారం అందుకున్న తల్లిదండ్రులు.. శనివారం పాఠశాలకు వచ్చి వార్డెన్లు, యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. బాధిత విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు వార్డెన్లు రాకేశ్, కిరణ్, శివలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## కారులోనే ప్రేయసిని కాల్చేసి.. తనూ కాల్చుకుని..

**ప్రేమికుల రోజు నొయిడాలో ఘటన**



**నొయిడా, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రేమికుల రోజున ప్రేయసిని హత్యచేసి, ఓ వ్యక్తి తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన నొయిడాలో చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. దాద్రీ రోడ్డులో ఓ కారు చాలా సమయం నుంచి నిలిచి ఉందని పోలీసులకు సమాచారం శనివారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా కారు లోపల రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిని దిల్లీలోని త్రిలోక్‌పురికి చెందిన సుమిత్(32), రేఖ(26)లుగా గుర్తించారు. సుమిత్ మొదటగా రేఖ తలపై కాల్చి చంపి, అనంతరం ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సుమిత్ చేతిలో ఉన్న తుపాకీ ఆధారంగా నిర్ధారణకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ మరణాలకు గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## విమానంలో ఆత్మాహుతి బాంబర్లు ఉన్నారని బెదిరింపులు

**శంషాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** 'ప్రయాణికుల మాటున దిల్లీ విమానంలో ఐదుగురు ఆత్మాహుతి బాంబర్లు ప్రయాణిస్తున్నారు.. శంషాబాద్‌లో ల్యాండింగ్ కాగానే ఆ విమానాన్ని పేల్చివేస్తాం' అంటూ గుర్తుతెలియని ఓ వ్యక్తి ఆర్జీఐఏ ఈ-మెయిల్‌కు సందేశం పంపించాడు. ఈ ఘటన శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో చోటుచేసుకుంది. అధికారుల కథనం ప్రకారం.. దిల్లీ నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్ 6ఇ-425 విమాన సర్వీసు ప్రయాణికులతో హైదరాబాద్‌కు టేకాఫ్ తీసుకుంది. గగనతలంలో ప్రయాణిస్తున్న ఆ విమానంలో సూసైడ్ బాంబర్లు ఎక్కినట్లు ఆర్జీఐఏకు ఈ-మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన భద్రతాధికారులు ల్యాండింగ్ కాగానే ఆ విమానాన్ని నిర్జన ప్రదేశానికి తరలించి క్షుణ్నంగా తనిఖీలు చేశారు. విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌కు ఇలాంటి బాంబు బెదిరింపు సందేశాలు రావడం ఈ వారంలో ఇది రెండోసారి. జీహెచ్ఐఏఎల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సంస్కారాల 'బడి'.. చిన్న భారంగి

## మొక్కై వంగి.. మానై ఎదుగుతున్న గిరిజన బిడ్డలు

**75 ఏళ్ల నాటి సంప్రదాయానికి నిలువుటద్దం.. గడిపే విశ్వరాజ్ మాస్టారు కృషి**
**తల్లిదండ్రుల ఆశీర్వాదమే అసలైన బలమని చాటుతున్న చిన్న భారంగి ప్రభుత్వ పాఠశాల**
**నాడు గురువు .. నేడు శిష్యుడు .. తరాలు మారినా చెదరని విలువల బాట**
**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్ :** "మొక్కగా ఉన్నప్పుడే వంగనిది.. మాన్నై వంగుతుందా?" అన్న సామెత మనకు తెలిసిందే. కానీ, ఆ సామెతకు నిజమైన అర్థం చెబుతూ, లేత వయసులోనే పిల్లలకు వినయ విధేయతలను నూరిపోస్తోంది పోలవరం జిల్లా, రంపచోడవరం మండలం, చిన్న భారంగి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. కేవలం పాఠ్యపుస్తకాల్లోని పాఠాలే కాదు.. జీవిత పాఠాలను కూడా నేర్పుతూ ఈ పాఠశాల నేడు జిల్లాకే తలమానికంగా నిలుస్తోంది.

**పాఠశాలా? పవిత్ర దేవాలయమా?**

సాధారణంగా బడి అంటే పిల్లలు పుస్తకాల సంచితో పరుగులు తీయడం చూస్తాం. కానీ చిన్న భారంగి పాఠశాలలో దృశ్యం వేరు. ఇక్కడి చిన్నారులు ఉదయం ఇంటి నుండి బయలుదేరే ముందే తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీర్వాదం తీసుకున్నాకే పాఠశాలకు రావడం ఒక ఆనవాయితీ. ఈ అద్భుతమైన సంప్రదాయం వెనుక ఒక పెద్ద చరిత్రే ఉంది. రాజమండ్రి సమీపంలోని బొమ్మూరుకు చెందిన కీ.శే. గడిపే విశ్వనాథరావు మాస్టారు 1949, జూలై 23న ఈ పాఠశాలను ప్రారంభించినప్పుడు ఈ సంప్రదాయానికి బీజం వేశారు. నాడు ఆయన నాటిన ఆ 'సంస్కారం' అనే విత్తనం, నేడు ఆయన శిష్యుడు , ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు గడిపే విశ్వరాజ్ మాస్టారు ఆధ్వర్యంలో మహా వృక్షమైంది. ఇదే బడిలో చదివిన విశ్వరాజ్ మాస్టారు, తన గురువు బాటలోనే నడుస్తూ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.

**అధికారుల ప్రశంసలు - ప్రజాప్రతినిధుల గుర్తింపు:**

విశ్వరాజ్ మాస్టారు అంకితభావం కేవలం పాఠశాలకే పరిమితం కాలేదు. అల్లూరి జిల్లా ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఆయన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయనకు "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు" పురస్కారాన్ని అందజేసింది. ఇది ఆ పాఠశాలకే కాక, ఆ ప్రాంతానికే గర్వకారణం. ముసురుమిల్లి, కొత్తవీధి, పెద్ద భారంగి, కొమరవరం, బోర్నగూడెం వంటి గిరిజన గ్రామాల విద్యార్థులు ఇక్కడ చదువుకుని ప్రయోజకులవుతున్నారు. ఏజెన్సీ డి.ఈ.ఓ మల్లేశ్వరరావు ఇటీవల పాఠశాలను సందర్శించి, "విలువలు కొరవడుతున్న నేటి సమాజంలో విశ్వరాజ్ మాస్టారు లాంటి వారు ఆదర్శనీయం. చదువుతో పాటు పిల్లల ప్రవర్తనను తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయం" అని కొనియాడారు.

**తల్లిదండ్రుల ఆనందం:**

"మా పిల్లలు మా కాళ్లకు దండం పెట్టి బడికి వెళుతుంటే, వాళ్ల భవిష్యత్తుపై మాకు కొండంత నమ్మకం కలుగుతోంది" అని స్థానిక తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణ ఉంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని విశ్వరాజ్ మాస్టారు నిరూపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్నచూపు చూసే రోజుల్లో.. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా, సంస్కారవంతమైన విద్యను అందిస్తున్న చిన్న భారంగి పాఠశాల, అక్కడి ఉపాధ్యాయులు గడిపే విశ్వరాజ్ మాస్టారు నిజంగా అభినందనీయులు.

స్థాపన: 1949లో ప్రారంభం (75 ఏళ్ల చరిత్ర)
ప్రత్యేకత: విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లకు నమస్కరించి బడికి రావడం.
గుర్తింపు: జిల్లా కలెక్టర్ నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డు.
లక్ష్యం: కేవలం మార్కులు కాదు.. మార్పు (ప్రవర్తనలో) ముఖ్యం.












# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం, 16 ఫిబ్రవరి 2026




www.viswamvoice.com

### అనాధికారిక వలకట్లతో

# కుదేలవుతున్న అల్లవరం రైతులు

**మురుగు కాలువల్లో అడ్డుకట్టలతో నీటి ప్రవాహం స్తంభన**
**గ్రామాలకు ముంపు ముప్పు - ఆర్థికంగా నష్టపోతున్న వ్యవసాయ కుటుంబాలు**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అల్లవరం మండలంలో ప్రధాన మురుగు కాలువల్లో అనాధికారికంగా ఏర్పాటు చేసిన వలకట్ల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగు భూములకు జీవనాడిగా ఉన్న ఈ కాలువలు ప్రస్తుతం అక్రమ వలలు, దుగ బరకాలు (అడ్డుకట్టలు)తో మూసుకుపోయి నీటి ప్రవాహం మందగించడంతో వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, కొంతమంది ఆక్వా రైతులు లక్షల రూపాయలు వెచ్చించి కాలువలకు అడ్డుగా భారీ వలలు ఏర్పాటు చేయడం వల్ల నీరు సజావుగా ముందుకు సాగడం లేదు. ఫలితంగా సాగునీరు సరైన సమయంలో చేరక పంటలు ఎండిపోతుండగా, మరోవైపు వర్షాకాలంలో నీరు నిల్వై పంటచేలు ముంపుకు గురవుతున్నాయి. ఒకవైపు ఎండ, మరోవైపు ముంపు, రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రత్యేకంగా 'రామేశ్వరం మొగ' వద్ద ప్రవాహం మందగించడం వల్ల ఇసుక



మేటలు పేరుకుపోయి మొగ పూర్తిగా మూసుకుపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొగను తెరవడానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, వలకట్ల కారణంగా ప్రవాహ వేగం తగ్గి మళ్లీ మళ్లీ అదే సమస్య తలెత్తుతోందని వారు వాపోతున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాపైనా, రైతులపై కూడా ఆర్థిక భారం పడుతోంది. అదే విధంగా, ఆక్వా చెరువుల్లోని వ్యర్థాలు, మట్టి నేరుగా కాలువల్లోకి తోడివేయడం వల్ల కాలువల్లో భారీగా మట్టిపేరుకుపోతోంది. ఇది నీటి ప్రవాహాన్ని మరింత అడ్డుకుంటూ పరిస్థితిని క్లిష్టం చేస్తోంది. నీరు ముందుకు సాగకపోవడంతో మండలంలోని పలు గ్రామాలు వర్షాకాలంలో ముంపు బారిన పడుతున్నాయి. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు రాత్రింబవళ్లు భయాందోళనల్లో గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో జరుగుతున్న ఆక్రమణలు అధికారులకు తెలిసిన విషయమే అయినా, 'మాకెందుకులే' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. అక్రమ వలకట్లు తొలగించకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రైతు సంఘాలు, రైతు పరిరక్షణ సమితి నాయకులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి ఉద్యమం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించి, మురుగు కాలువల్లో అనాధికారికంగా ఏర్పాటు చేసిన వలకట్లను వెంటనే తొలగించడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సాగు నీరు సక్రమంగా ప్రవహిస్తేనే రైతు బతుకుతాడు. కాలువలు సజావుగా నడిస్తేనే గ్రామాలు రక్షితంగా ఉంటాయి. కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతుల ఆవేదనకు పరిష్కారం చూపాలని అల్లవరం రైతులు కోరుతున్నారు.

### 12వ శతాబ్దపు నాటి పురాతన

# రంప శివాలయానికి పోటెత్తిన భక్తులు

**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా పోలవరం జిల్లా వ్యాప్తంగా శివాలయాలు శివ నామస్మరణతో మారు మ్రోగాయి.ఆదివారం తెల్లవారుజాము నుండే భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన 12వ శతాబ్దపునాటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని రంపచోడవరం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ దర్శించుకుని పరమ శివునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంప గ్రామములో కొండపైన, కొండ క్రింద 12వ శతాబ్దపు నాటి పురాతన చరిత్ర కలిగిన చోళ రాజుల కాలంలో నాగ వంశీయులచే ప్రతిష్టింపబడిన శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయమని అదేవిధంగా ఈ ఆలయం చాలా చరిత్ర కలిగిన ఆలయమని ఆయన అన్నారు.ఈ శివరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు మొత్తం ఐదు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు శివాలయ ఉత్సవాల కమిటీ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఎక్కడికి అక్కడ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ద్వారా త్రాగునీటి సౌకర్యం, ప్రత్యేక మెడికల్ క్యాంప్, ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు, ఎటువంటి





అల్లర్లకు తావు లేకుండా పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు పరమశివుని అనుగ్రహంతో మంచి పంటలు పండాలని, మంచి వర్షాలు పడాలని, అందరికీ మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆ పరమశివునికి ప్రార్థించడం జరిగిందని ఆయన తెలిపారు.శివాలయానికి వచ్చిన భక్తులకు వర్తక సంఘాలు,డోనర్లు భోజన సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, పులిహోర ప్రసాదం భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సంవత్సరం రంప భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పరమశివుని నీ దర్శించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.ముందుగా జాయింట్ కలెక్టర్ వారిని ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈకార్యక్రమంలో తాసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు,పంచాయతీ కార్యదర్శి రామరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పిఎస్ నాయుడు,సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు,వైద్యాధికారిని శ్వేత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ నిర్మల కుమారి, పంచాయతీ సర్పంచ్ చెదల శ్రీదేవి, ఎంపీపీ బంధం శ్రీదేవి, శివాలయ కమిటీ సభ్యులు సారపు శాంతిరాజు, టోనీ బాబు, జె.సుందర్, వీఆర్వోలు చిన్న రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆర్‌డిఎస్ ప్రసాద్‌కు ఆశీస్సులు**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి హరిప్రసాద్‌తో పాటు అమలాపురానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఆర్ డి ఎస్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ఆర్ డి ఎస్ ప్రసాద్ రాష్ట్రంలోని కళాకారుల సంక్షేమం, సంప్రదాయ కళల పరిరక్షణ, మార్కెటింగ్ విస్తరణ వంటి అంశాలపై చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తూ, హస్తకళలకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. హస్తకళల రంగాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి, ఈ మార్కెటింగ్, ప్రదర్శనలు, ప్రత్యేక విక్రయ మేళాలు వంటి కార్యక్రమాల ద్వారా కళాకారుల ఆదాయాన్ని పెంచేందుకు ఆర్ డి ఎస్ ప్రసాద్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన నాయకత్వంలో సంస్థ మరింత చైతన్యంతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్న ఆర్ డి ఎస్ ప్రసాద్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఆశీస్సులు అందించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిబద్ధతతో పనిచేయాలని సూచిస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయికి విస్తరించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ విస్తరణలో సభ్యత్వ నమోదు కీలకమని పేర్కొన్న అధినేత, రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన స్వచ్ఛంద సేవకులను అభినందించారు. జనసేన పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్ డి ఎస్ ప్రసాద్ వంటి నిబద్ధత గల నాయకులు కీలక పాత్ర పోషిస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

### శ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి

# రూ.లక్ష విరాళం అందించిన కంబాల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం మునికూడలి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని గ్రామస్తులు, కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు హరతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయం అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనక దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణాలకు పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం చెక్ ను కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అలాగే పేదల అభ్యున్నతకు సహాయ, సహకారాలు అందిస్తున్నానని తెలిపారు. అనంతరం దేవాన్ష్ ఘాట్ ను సందర్శించారు. శ్రీ ఉమాపార్వతి సోమేశ్వర స్వామి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయాలను దర్శించారు. అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆరుమెడల్స్ సాధించిన కొడమంచిలి శివ



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పి.గన్నవరం మండలం లంకల గన్నవరం గ్రామానికి చెందిన కొడమంచిలి శివ ఆరు అరుదైన మెడల్స్ సాధించారు. జూనియర్ విభాగంలో పవర్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్. బెంచ్ ప్రెస్లో గోల్డ్ మెడల్. డెడ్ లిఫ్ట్ లో సిల్వర్ మెడల్. అలాగే సీనియర్ విభాగంలో. పవర్ లిఫ్టింగ్ లో బ్రౌన్ మెడల్. బెంచ్ ప్రెస్ లో గోల్డ్ మెడల్. డెడ్ లిఫ్టులో సిల్వర్ మెడల్. సాధించారు. ఈ సందర్భంగా పి గన్నవరం జనసేన నాయకులు వాసంశెట్టి కుమార్. తాటికాయల శ్రీనివాస్.యేడిద సుభాష్. షేక్ దొరబాబు. కందిబోటి మూర్తి. కోళ్లపల్లి సతీష్. కోళ్లపల్లిమణి. యేడిద అని. తాటికాయల వెంకటేష్. తానంకి నాగరాజు. కొడమంచిలి మల్లేష్. సాగర్ తదితరులు అభినందించి. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పలివెలలో మహాశివరాత్రి వేడుకలు



**అధికారులను సత్కరించిన ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రమైన పలివెల శ్రీ ఉమా కొప్పులింగేశ్వర స్వామి దేవస్థానంలో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకలు విజయవంతంగా సాగేందుకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మయూరి సుబ్బారావు, ఈఓ కామేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. గ్రామస్తులు, గ్రామ పెద్దలను కూడా కలుపుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నీటి సౌకర్యం, క్యూలైన్లు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాల్లో సమగ్ర చర్యలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయ ఈఓ కామేశ్వరరావు, ఎస్ఐ సురేంద్రలను ప్రత్యేకంగా సత్కరించారు. భక్తులకు చక్కటి సౌకర్యాలు కల్పించినందుకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, ఆలయ ఈఓ, పోలీసు అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు విచ్చేసినప్పటికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహణ చేయడం అభినందనీయమన్నారు. తెల్లవారు జామునుంచే విధుల్లో నిమగ్నమైన ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కృషిని కొనియాడారు. ప్రత్యేకంగా పలివెల సచివాలయం మహిళా పోలీసు సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ, మహిళా భక్తుల భద్రత కోసం వారు తీసుకున్న చర్యలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# ఆత్రేయపురం మండలంలో పర్యటించిన అల్లాడ స్వామి నాయుడు

**బూత్ స్థాయిలో పార్టీ బలాబలాలపై సమగ్ర సమీక్ష కార్యకర్తలకు దిశానిర్దేశం**



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనుకూలంగా ఉన్న 22, 26 బూత్‌లపై సమగ్ర విశ్లేషణ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు హాజరై కార్యక్రమాన్ని స్వయంగా నడిపించారు. మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, స్థానిక సీనియర్ నాయకులతో కలిసి ప్రతి బూత్‌లో పార్టీ పరిస్థితిపై ఆయన సమగ్రంగా చర్చించారు. గత ఎన్నికల ఫలితాలు, ఓటర్ల ప్రవర్తన, కార్యకర్తల సమన్వయం, బలహీన ప్రాంతాలు, బలోపేతం చేయాల్సిన అంశాలు వంటి విషయాలపై విశ్లేషణ జరిగింది. బూత్ స్థాయిలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని, ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా చేరుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త కట్టుబాటుతో పని చేయాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్ కమిటీల మధ్య సమన్వయం పెంచి, యువతను మరింతగా ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి శక్తివంతమైన నిర్మాణమే మూలాధారం అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట రాజు, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఆత్రేయపురం మండలంలో పార్టీ పటిష్టతకు ఈ సమావేశం కీలక మలుపు కానుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామం ఆదివారం క్రీడా కోలాహలంతో కళకళలాడింది. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరిగెల శ్రీ రంగయ్య మెమోరియల్' జాతీయ స్థాయి పురుషుల, మహిళల వాలీబాల్ టోర్నమెంట్‌కు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఘనంగా శ్రీకారం చుట్టారు. ప్రారంభోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనలను పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలను గొల్లవిల్లి వంటి గ్రామంలో నిర్వహించడం ప్రాంతానికి గర్వకారణమని, ఇది గ్రామీణ యువత ప్రతిభకు నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రంలో క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువజన నాయకుడు, మంత్రి నారా లోకేష్ యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఎప్పుడూ ప్రస్తావిస్తుంటారని గుర్తుచేశారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పురుష, మహిళా క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, రాష్ట్రం, దేశ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువత, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంట్‌కు విశేష స్పందన తెలిపారు. గొల్లవిల్లి గ్రామం మొత్తం క్రీడా సంబరాల్లో మునిగిపోయింది.

# అల్లవరం, రెల్లుగడ్డ రోడ్డుకు నూతన జీవం

**ఎమ్మెల్యే ఆనందరావు శంకుస్థాపనతో అభివృద్ధికి శ్రీకారం**



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అల్లవరం గ్రామం నుండి రెల్లుగడ్డకు వెళ్లే ఆర్ & బి రోడ్ గత కొన్నేళ్లుగా అధ్వాన్న స్థితిలో ఉండడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారి, అత్యవసర సేవలకూ ఆటంకం కలిగే పరిస్థితి నెలకొంది. ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన నిధులను మంజూరు చేయించి ఆదివారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజలు పడుతున్న ఇబ్బందులు నేను ప్రత్యక్షంగా చూశాను. వారి సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత. అందుకే ఈ రహదారిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం అని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సౌకర్యాల కోసం కృషి చేస్తున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో కోనసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. అమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రహదారులు, మౌలిక వసతులు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. త్వరలోనే అల్లవరం,రెల్లుగడ్డ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమై ఆర్థికాభివృద్ధికి దోహదం కానుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

సోమవారం, 16 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





ఉమా కొప్పులింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నియోజకవర్గ

## జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం పలివెల శ్రీ ఉమా కొప్పులింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్.ఆలయ మర్యాదలతో అధికారులు, వేద పండితులు స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లుకు పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామివారి

## రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం పలివెల శ్రీ ఉమాకొప్పులింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే రథోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో

## మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం : ఎమ్మెల్యే



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : ఏనుగుల మహల్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన కూటమి ప్రభుత్వంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట శివారు ఏనుగుల మహల్‌లో రూ.3కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేసి సబ్ స్టేషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యానందం, కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, ముద్రగడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

## ఏపీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ : కొత్తపేట మండలంలోని ప్రసిద్ధ స్వయంభూ క్షేత్రమైన పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్‌కి అర్చకులు, ఆలయ సిబ్బంది సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆమె స్వామివారికి పుష్పార్చన చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలివెల క్షేత్రం శైవభక్తులకి అత్యంత పవిత్రమైన స్థలంగా పేరుగాంచినదిగా, నిత్యం భక్తుల రద్దీతో కళకళలాడుతుంటుంది. ఈ పుణ్యక్షేత్ర దర్శనం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్బంగా శ్రీ పార్వతి కుండలేశ్వరస్వామిని

## దర్శించుకున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమజిల్లా, కాట్రేనికోన మండలంలో మహా శివరాత్రి సందర్భంగా కుండలేశ్వరస్వామిని దర్శించుకున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, బండారు ఏసు, గంగుమళ్ల భద్ర రావు, వంగ దుర్గ బాబు, బండారు ఏసు, పిఎస్ఎన్ రాజు, సూరిబాబు రాజు, మోటే పల్లి శివ, చింతలపూడి బాబి, తదితరులుపాలుగోన్నారు.

## పిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఉచిత ఆటో సర్వీస్




కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం నందు శివరాత్రి సందర్బంగా శ్రీ పార్వతి కుండాలేశ్వరం స్వామి ఆలయం దర్శనానికి వచ్చే భక్తులుకు కాట్రేనికోన నుండి కుండాలేశ్వరం వరకు ఉచితంగా ఆటోలను పిఎస్ఎన్ రాజు ఏర్పాటు చేయడం జరిగింది.

దక్షిణ కాశీ ద్రాక్షారామం, పలు శివాలయాల్లో

# మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక పూజలు

భక్తజన సమూహంతో మారుమోగిన శివాలయాలు



రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచి, పంచారామాలలో అగ్రగణ్యమైన ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ పుణ్యక్షేత్రం, కోటిపల్లి, గొల్లపాలెం, రామచంద్రపురం, హసన బాద్ శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయ ప్రాంగణం అంతా "హర హర మహాదేవ... శంభో శంకర..." నినాదాలతో మారుమోగుతూ భక్తి పారవశ్యంతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన భక్తజనులు రాత్రి జాగరణ, లింగాభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తూ మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామివారికి అభిషేకాలు, పుష్పార్చనలు సమర్పించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుభిక్షం, శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తాగునీరు, ప్రసాదం, భక్తుల సౌకర్యాల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సువర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈఒ దుర్గా భవాని, అర్చకులు, అధికారులు, శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి వేళ భీమేశ్వరక్షేత్రం భక్తి జ్వాలలతో దివ్య కాంతిని సంతరించుకుంది.

# 16న యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ గోదావరి భవన్‌లో యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని, అర్జీలో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. అర్జీదారులు తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు డిజిటల్ సౌకర్యాలు కల్పించిందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుల ఫోన్ నంబర్‌కు మెసేజ్ అలర్ట్ పంపబడుతుందని, నోటీసులు, ఎండార్స్‌మెంట్‌లు వాట్సాప్ ద్వారా పంపబడతాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అర్జీదారులు తమ సమీప కేంద్రాల్లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో సమర్పించిన అర్జీల స్థితిగతులను కూడా ఈ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై వినతులు స్వీకరిస్తారని తెలిపారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓలు, డీటీలు అందుబాటులో ఉంటారని చెప్పారు. మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా రెవెన్యూ క్లినిక్‌కు హాజరుకావాలని ఆదేశించారు. రైతులు భూసంబంధిత, ఇతర రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ కాశీలో పోటెత్తిన భక్తులు

మహాశివరాత్రి వేళ ఘన వైభవం - డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే.ప్రసాద్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు



విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్లవరం మండలంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నక్క రామేశ్వరం శివాలయం, లక్ష్మణేశ్వరం శివాలయం దేవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున నుంచే పరిసర గ్రామాలు, సమీప మండలాలు, పలు జిల్లాల నుంచి భక్తులు ఓం నమః శివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. భక్తులు సముద్ర స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి క్రమబద్ధంగా క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయాలను పూలతో సుందరంగా అలంకరించడంతో పాటు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ముస్తాబు చేయడం భక్తులను ఆకట్టుకుంది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన అర్ధరాత్రి మహాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, లింగోద్భవ కాల పూజలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి. ఇంత భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అమలాపురం డీఎస్పీ టి. ఎస్.ఆర్.కే. ప్రసాద్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ నాయకత్వంలో ఉప్పలగుప్తం, అల్లవరం పోలీసు సిబ్బంది సమన్వయంతో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేసి, రహదారులపై రద్దీని సమర్థవంతంగా నియంత్రించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక దారి సదుపాయం కల్పించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల కోసం అంబులెన్స్ సదుపాయం సిద్ధంగా ఉంచి, వైద్యశిబిరాల ద్వారా అవసరమైన సేవలు అందించారు. దారి పొడవునా తాగునీరు, తీర్థప్రసాదాల పంపిణీ సజావుగా జరిగేలా పోలీసులు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం సాధించారు. భక్తులకు మార్గనిర్దేశం చేస్తూ, క్యూలైన్లలో క్రమశిక్షణ పాటించేలా అవగాహన కల్పించారు. ఎటువంటి అప్రమత్తత లోపం లేకుండా ప్రతి విభాగం జాగ్రత్తగా పనిచేయడంతో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. భక్తుల రద్దీ ఉన్నప్పటికీ ఎటువంటి అపశృతి జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిపై స్థానిక ప్రజలు, దేవస్థాన అధికారులు అభినందనలు వ్యక్తం చేశారు. భక్తుల సేవలో పోలీసులు చూపిన అప్రమత్తత, నిబద్ధత మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేశాయి.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి దిక్సూచిలా 2026-27 బడ్జెట్

ఎమ్మెల్యే ఆనందరావు హర్షం - అన్ని వర్గాల ఆశలకు ప్రతిరూపంగా రూ.3,32,205 కోట్ల బడ్జెట్



విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రాష్ట్రానికి దిక్సూచి వంటిదని, ఇది కేవలం గణాంకాల పుస్తకం మాత్రమే కాదని, కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే విజన్ డాక్యుమెంట్ అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశను చూపేలా, బడుగు బలహీన వర్గాల ప్రగతే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని తెలిపారు. ఇందుకు కూటమి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రూ. 53,915 కోట్ల మూలధన వ్యయాన్ని కేటాయించి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే బాధ్యత తీసుకున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సామాజిక న్యాయం, గ్రామీణ వికాసం లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి భారీ నిధులు కేటాయించడంలో, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన విద్య లక్ష్యంగా పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు కేటాయించి భావితరాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. మొత్తం రూ. 91,527 కోట్లను సంక్షేమానికి కేటాయించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బీసీల అభివృద్ధికి రూ. 51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ. 20,644 కోట్లు, ఎస్టీలకు రూ. 9,190 కోట్లు, మైనారిటీలకు రూ. 6,090 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ. 27,719 కోట్లు కేటాయించి వృద్ధులు, పేదలకు అండగా నిలిచిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 6,600 కోట్లు కేటాయించామని, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కింద రూ. 11,000 కోట్లు ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులకు గత ఏడాదికంటే రూ. 4,000 కోట్లు అధికంగా, మొత్తం రూ. 18,224 కోట్లు కేటాయించామని వెల్లడించారు. పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ. 19,306 కోట్లు కేటాయించడం ద్వారా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది గృహ నిర్మాణానికి రూ. 6,357 కోట్లు కేటాయించి పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ మాటల కోసం కాదు, ప్రగతి కోసం చేసిన సమగ్ర ప్రణాళిక అని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు, మంత్రి నారా లోకేష్ ఉత్సాహం కలిసి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది పడిందన్నారు. ప్రతి పైసా సామాన్య ప్రజల ప్రయోజనం కోసమే ఖర్చు చేయబడుతుందని తెలిపారు.

ప్రజలకు సేవ చేయడంలో

## ఎప్పుడూ ముందుంటాం

అమలాపురంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

1200 మందికి పైగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి



సమాజంలో ఉన్న పేదలలోని నిరుపేదలను ఆదుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని సంకల్పంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ స్వామి వివేకానంద జిమ్ అండ్ యోగా ఆశ్రమం మరోసారి మానవత్వాన్ని చాటిచెప్పింది. మంచి మానవత్వం బతికించాలని, అవసరమైన వారికి తాము అండగా ఉంటామని ప్రకటిస్తూ ఆశ్రమం ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పది రోజులుగా కొనసాగుతున్న ఈ సేవా యజ్ఞంలో కొత్తపేట, రావులపాలెం, అంబాజీపేట, నరేంద్రపురం, వాడపాలెం, నల్లచెరువు, అమలాపురం పరిధిలోని ఎనిమిది ఆశ్రమాల ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల్లో 1200 మందికి పైగా నిరుపేదలకు దాతల సహకారంతో దుప్పట్లు అందజేశారు. చలికాలంలో వణుకుతున్న పేద ప్రజలకు ఈ దుప్పట్లు ఎంతో ఉపశమనం కలిగించాయి. పేదవారిలోని అత్యంత నిరుపేదలను గుర్తించి వారికి నేరుగా సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. ఆ నిరుపేదలకు మేమున్నాము అనే భావనతో ఆశ్రమం సభ్యులు గ్రామాలు తిరుగుతూ అర్హులను గుర్తించి సహాయం అందించారు. ఈ సందర్భంగా యోగా గురువు, ఆయుర్వేదం, ఫిజియోథెరపీ వైద్యుడు జిమ్ యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడంలో తమ ఆశ్రమం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. సమాజంలో ఆరోగ్యం, ఆధ్యాత్మికత, శారీరక దృఢత్వంతో పాటు మానవత్వం కూడా అవసరమని, సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని ఆయన స్పష్టం చేశారు. సేవే పరమో ధర్మః అనే నినాదంతో ముందుకు సాగుతున్న శ్రీ స్వామి వివేకానంద జిమ్ అండ్ యోగా ఆశ్రమం కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది. దాతల సహకారం, ఆశ్రమం సేవా భావం కలిసివచ్చి నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించాయి.

మెగా డిజిటల్ టీమ్ సమావేశంలో

## వర్రే శేషు ప్రత్యేక ఆకర్షణ



మెగాస్టార్ చిరంజీవితో భేటీ

విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి

హైదరాబాద్‌లో జరిగిన మెగా డిజిటల్ టీమ్ సమావేశంలో పార్లమెంటరీ మెగా డిజిటల్ టీమ్ అధ్యక్షుడు వర్రే శేషు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సమావేశం శనివారం నగరంలో ఘనంగా నిర్వహించబడింది. డిజిటల్ మీడియా రంగంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా వర్రే శేషు ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవిను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సంస్థ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యువతను మరింతగా భాగస్వామ్యం చేయాలని చిరంజీవి సూచించినట్లు సమాచారం. సమావేశంలో సోషల్ మీడియా వ్యూహాలు, కంటెంట్ విస్తరణ, కార్యకర్తల సమన్వయం, నియోజకవర్గ స్థాయి డిజిటల్ బృందాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, డిజిటల్ రంగంలో సృజనాత్మకతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ సందర్భంగా వర్రే శేషు మాట్లాడుతూ, మెగా డిజిటల్ టీమ్‌ను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయడం లక్ష్యమని తెలిపారు. మెగాస్టార్ మార్గదర్శకత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంపొందిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కోటిపల్లిలో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" సేవలు

మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం



కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గంలోని కోటిపల్లిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీగా అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం స్వయంగా పర్యవేక్షణ చేసి, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. మహా పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ వంటి సేవలు వారికి ఎంతో ఉపశమనాన్ని కలిగించాయి. ఈ సందర్భంగా క్యూలైన్లో సొమ్మసిల్లి పడిపోయిన ఒక మహిళను గమనించిన ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం వెంటనే పరామర్శించి, తక్షణ వైద్యసహాయం అందేలా చొరవ తీసుకున్నారు. ఆయన స్పందనను భక్తులు అభినందించారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు సేవ చేయడం పుణ్యంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ జొన్నాడ బీమశంకరం,కూటమి పార్టీ నాయకులు, మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్, నిడదవోలు సుబ్రహ్మణ్యం, గొడవర్తి రామకృష్ణ, వెంటూరు వీర్రాఘవ చౌదరి, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన అన్నవరం కోటి తులసి పత్రిపూజ

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పూజలు



**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం పక్షం రోజులుగా నిర్వహిస్తున్న కోటి తులసి పత్రి పూజ కార్యక్రమం ఆదివారంతో వైభవంగా ముగిసింది. నేటి మహాశివరాత్రి పర్వదినాన సత్యదేవుని పూజలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరు అయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ఎమ్మెల్యే సత్యదేవుని వేడుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ ఐవి.రోహిత్, ఈవో వేంద్ర త్రినాధరావు, దేవస్థాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినాన నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వరుపుల సత్యప్రభ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ (ఈశ్వరుడు), శంఖవరం మండల ప్రజా పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ, నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్, శంఖవరం మండల టీడీపీ మాజీ అధ్యక్షులు బద్ది రామారావు, అన్నవరం టీడీపీ నాయకులు వీర్ల సూరిబాబు, లాయర్ రాజాల చిట్టిబాబు, యువ నాయకులు వెలుగుల నాని, సాధనాల లక్ష్మీబాబు, కేళంగి జనార్దన్, సత్య దీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి భక్తులకు 15 ఏళ్ళుగా "మహాన్నదానం"

## ఏటేటా 3,000 మంది భక్తులకు వితరణ – వైకాపా నేత బదిరెడ్డి గోవింద్ సత్సంప్రదాయం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ ప్రతీ ఏటా శీతాకాలం చివర్లో వేసవి కాలం ప్రారంభం ముందు వచ్చే ఫిబ్రవరి, మార్చి మాఘ మాసం (ఫిబ్రవరి, మార్చి)లో వచ్చే 13 లేదా 14 వ రోజుని మహాశివరాత్రి అంటారు. అన్నదానాన్ని శ్రేష్ఠమైన దానంగా పరిగణిస్తారు. అన్నదానం హిందువుల సంప్రదాయంలో అత్యంత పుణ్యప్రదమైనది. అన్నదానం చేయడం వల్ల మనకు అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని హిందువుల విశ్వాసం. ఈ అనంతమైన పుణ్యఫలాన్ని మహాశివరాత్రి పర్వదినం నాడు అన్నదానం చేయడం ద్వారా పొందితే అంతకు మించిన పరమానందం మరొకటి ఉండబోదు. అటువంటి ఆధ్యాత్మిక పరమానందం కోసం, తనని నమ్ముకున్న ఆప్తులు, ఆత్మీయులు, జనాంగం కోసం ఏటేటా మహాశివరాత్రి పర్వదినాన 15 ఏళ్ళుగా అన్నదానాన్ని నిర్వహిస్తూ దాన్ని ఓ సత్సంప్రదాయంగా కొనసాగిస్తూ ఉన్నారు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పుణ్యాత్ముడు, అన్నదాత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బదిరెడ్డి గోవింద్. ఈ వరవడిలో ఈ ఆదివారం నాటి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూడా సుమారు 3,000 మందికి పైగా శివభక్తులకు బదిరెడ్డి గోవింద్ అన్నదానం చేసారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీలోని ఏలేరు నదిలో పవిత్ర స్నానమాచరించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు 17వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి వెంకటరమణమ్మ ప్రోత్సాహంతో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి, మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్, యువ నాయకులు బదిరెడ్డి వెంకన్నబాబు సంయుక్త ఆధ్వర్యంలో ఈ అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహించారు. నియోజకవర్గం నలు మూలల నుండి పలువురు వైసీపీ నాయకులు కూడా విచ్చేసి ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. ముందుగా బదిరెడ్డి గోవింద్ నివాసానికి వచ్చిన ముద్రగడ గిరిబాబుకి ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిరెడ్డి గోవిందుని ఈ సంప్రదాయం గురించి చరవాణిలో రాత్రి 7.30 గంటలకు చరవాణీలో పలుకరించిన "విశ్వం వాయిస్" విలేఖరి జక్కల నాగసత్యనారాయణతో ఆ వివరాలను వెల్లడించారు. తమ పూర్వీకులు, తల్లి దండ్రులు పూర్వం నుంచి స్థానిక శివాలయంలో భీష్మ ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారు. ఉత్సవాల్లో సేవలను అందించిన ఆలయ పురోహితులు, చాకళ్ళు, మంగళ్ళు, కళాకారులు, శ్రామికులకు అయ్యే మొత్తం అయ్యే వ్యయాన్ని మా పూర్వీకులు సొంతంగా సమకూర్చే వారు. అయితే ఆ సంప్రదాయాన్ని అలా యధావిధిగా కొనసాగిస్తూనే మా వారస యువతరం వచ్చే సరికి మహాశివరాత్రి పర్వదినాన పులిహోర ప్రసాదం పంపిణీని తొలుత చిన్నగా ప్రారంభించాం. తర్వాత క్రమంగా పెరుగుతూ వస్తున్న సంఖ్యకు అనుగుణంగా పులిహోర పంపిణీని పెంచుకుంటూ వచ్చాం. ఆ తర్వాత ఇక నేరుగా అన్నదానం ప్రారంభించాం. ఇది ఈ ఏటికి 3,500 మందికి పై చిలుకు వరకూ భక్తులకు అన్నదానం చేసే స్థాయికి చేరుకుంది. దీనికి ఏటా రూ. 70,000 నుంచి రూ. 1,000,00 వరకూ వ్యయం అవుతోంది. మా పూర్వీకుల నుంచి వస్తున్న ఓ సత్సంప్రందాయాన్ని ఇలా ముందుకు కొనసాగించడంలో మాకు సంతృప్తి కలుగుతోంది. ఈ ప్రజా సేవలో ఆ భగవంతుని ఆశీస్సులు లభిస్తూ, ప్రజల ఆదరణ ఇలా కొనసాగుతూంటే మరింత సంతోషంగా ఉందని బదిరెడ్డి గోవింద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శిడగం వెంకటేశ్వర రావు, దళే కిషోర్, జువ్విన వీర్రాజు, సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, వాగు బలరాం, చౌదరి రాంబాబు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, గొల్లపల్లి సురేష్, గౌతు నాగు, గుడాల వెంకటరత్నం, దళే చిట్టిబాబు, వీరంరెడ్డి రామకృష్ణ, సఖిరెడ్డి బుజ్జి, లోగీసు శేఖర్, సిరిపురపు రాజేష్, భీశెట్టి రాజా, దత్తి రాజా, బుద్ద గణేష్, గొంతిరెడ్డి సతీష్, బంటుపల్లి శ్రవణ్, ఈపి రాము, దళే గంగాధర్, ఉమ్మిత్ వెంకట రమణ, రాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మత కలహాలు సృష్టించటమే

# ఆర్ఎస్ఎస్ రాజకీయ ఉద్దేశ్యం

**హిందూ పదాన్ని వక్రీకరించిన ఉదేశ్యం వెనుక కుట్ర - ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒక మానసిక రోగి**

**భారత్‌లో మరో గోద్ర అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందా ! - మేడా శ్రీనివాస్ అనుమానం వ్యక్తం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మత కలహాలు సృష్టించటమే ఆర్ఎస్ఎస్ రాజకీయ ఉద్దేశ్యం. బ్రిటిష్ వాళ్లకు ఊడిగం చేసిన ఆర్ ఎస్ ఎస్ నేడు ముసుగు వేసుకున్న హిందూ ఉగ్రవాదంను ప్రోత్సహిస్తుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పాత్రికేయుల సమావే శంలో విమర్శించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ హిందూ పదంను వక్రీకరించి మాట్లాడుతున్న ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అఖండ హిందూ సమాజానికి భాహిరంగ క్షమాపణ చెప్పాలి. ఒక శతాబ్ద కాలం పైబడి హిందూ ధర్మ రక్షకులుగా ముసుగు ధరించి హిందూ ధర్మాన్ని , భక్తులను పచ్చిగా మోసం చేస్తూనే వున్నారు. ఎంత హిందూ ముసుగు వేసుకున్నా లోనున్న హిందూ వ్యతిరేక స్వభావం మోహన్ భగవత్ నోటి నుండి వచ్చిందన్నారు. హిందూ ధర్మం యొక్క మూలాలు, పవిత్రత, ఆ శక్తి ఈ ముసుగు హిందూ ఆర్ఎస్ఎస్ వాళ్లకు తెలియదని మోహన్ భగవత్ మాటల ద్వారా నేడు ప్రపంచానికి అర్థం అవుతుందన్నారు. మోహన్ భగవత్ పవిత్ర హిందూ పదంపై విషం కక్కిన ఘటనను ఆర్ ఎస్ ఎస్ గాని వాటి అనుబంధ సంస్థలు గాని నేటి వరకు ఖండించక పోవటాన్ని బట్టి వీరు హిందూ రక్షకులు కారు భక్షకులు అనే నిజం నేడు యావత్ మానవ సమాజానికి అర్థం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ హిందూ పదాన్ని ఉద్దేశ్య పూర్వకమైన కుట్ర కోణం తోనే వక్రీకరించారు . హిందూ అనే ఒక పవిత్ర పదాన్ని అడ్డుపెట్టుకొని దశబ్దలుగా మోహన్ భగవత్ వంటి ఎందరికో ఒక చిరునామా దక్కిందాన్నారు. నేడు హిందూ పదాన్ని వక్రీకరిస్తు ప్రకటనలు చేయటం ఆర్ ఎస్ ఎస్ కే చెల్లిందన్నారు . మోహన్ భగవత్ చేసిన ప్రకటన కారణంగా కొంతమంది మత ఉన్మాద శక్తులు హిందూ పదాన్ని కామెంట్స్ చేస్తున్నారు . ఈ పరిస్థితులు మత ఘర్షణలు పెరగటానికి కారణం కావొచ్చన్నారు . ఇప్పటి వరకు మోహన్ భగవత్ చేసిన కామెంట్ ను ఆర్ ఎస్ ఎస్ వారు నేటి వరకు ఖండించ కుండా కాబోదులుగా మారరు. ఆర్ ఎస్ ఎస్ వక్రబుద్ధికి ఇది తర్కాణం అన్నారు. ఈ సభకు అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాద్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల దుర్గా ప్రసాద్, వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళి కృష్ణ , బసా సోనియా, మేకల కిరణ్ కళ్యాణ్, చల్లా సాంబశివరావు, మాసా అప్పా యమ్మ, చల్లా వంశీ, ఎస్‌కే బాబీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి రత్నం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రసాదం, మజ్జిగ పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కోటిలింగాల దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఆదివారం శ్రీ సాయిరత్నం సేవాసమితి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ చేశారు . శ్రీ సాయిరత్నం సమితి వ్యవస్థాపకులు ఆకుల ఈశ్వరరావు, అధ్యక్షులు నీలాపు భాస్కర్ రావు రెడ్డి, గౌరవ అధ్యక్షులు చంద్రగిరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమాలకు సహకరిస్తున్న భక్తులకు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఉమర్, పఠాన్ కాసిం, శ్రీ సాయి రత్నం సేవా సమితి సభ్యులు ఉపాధ్యక్షులు ముళ్ళ శ్రీనివాస్, చంద్రగిరి రజినీకాంత్ కార్యదర్శి బీ.వీ.ఎస్ అరుణ్ కుమార్, చంద్రగిరి సత్య సుందర్, వి. రమేష్, జర్నలిస్ట్ కె. మధు, కె. పద్మ, డి. చిన్నా, కౌశిక్, ఎం. తేజ, చంద్రగిరి వసంత, రామలింగేశ్వరరావు నీలాపు శివాని, సాత్విక, ప్రణయ, హిమేష్ వర్ధన్, కార్తీక్ రేహన్, సతీష్ , వరప్రసాద్, కె. వెంకటేశ్వరరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సత్యనారాయణ జ్యూయలర్స్

# అన్న ప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర గోదావరి నది స్నానమాచరించడానికి వచ్చిన భక్తులకు సత్యనారాయణ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. సత్యనారాయణ జ్యూయలర్స్ అధినేతలు బొడ్డు సూరి అప్పారావు అండ్ సన్స్ బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 4000 మంది భక్తులకు కందకం రోడ్డు డౌన్ లోని సత్యనారాయణ జ్యూయలర్స్ షోరూమ్ వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ జ్యూయలర్స్ అధినేతలు బొడ్డు సూరి అప్పారావు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ 1960 నుంచి గుండు వారి వీధిలో సత్యనారాయణ జ్యూయలర్స్ నిర్వహిస్తూ, 2010 లో కందకం రోడ్డు డౌన్ లోకి రావడం జరిగిందన్నారు. 2011 నుండి గత 15 సంవత్సరాలుగా ప్రతి యేటా శివరాత్రి భక్తులకు భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామన్నారు. 2015 పుష్కరాలలో 12 రోజులు ఇక్కడ భక్తులకు అన్నసమర్పణ చేశామన్నారు.తన తండ్రి సూరి అప్పారావు దివిసీమ ఉప్పెన విపత్తులో రూ.లక్ష విరాళం సేకరించి అక్కడ సేవాకార్యక్రమాలు నిర్వహించారని బొడ్డు శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. తన సోదరులు కర్రల అడితిలో మహా శివరాత్రి పర్వ దినం రోజున ప్రతి యేట ప్రసాద వితరణ చేసేవారని, వారు తనకు స్ఫూర్తి అన్నారు. ప్రతి యేట ఇదే ఒరవడి కొనసాగిస్తామన్నారు. టిడిపి నాయకులు, అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సత్యనారాయణ జ్యూయలర్స్ అధినేతలు ఇంత భారీ ఎత్తున 4000 మందికి పైబడి అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 15యేళ్ళగా ఇదే విధంగా మహా శివరాత్రి భక్తులకు అన్న సమర్పణ చేయడం ప్రశంసనీయమన్నారు.

# శివరాత్రి భక్తులకు ప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్యాపురం శ్రీ సూర్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు సీపీఅండ్ పీహెచ్పీ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ కార్యదర్శి మట్టా రమేష్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి దేవానందం, జాగు నరేష్, కట్టమూరి సత్యనారాయణ, తుమ్మల మురళి కృష్ణ,బాలు, గీతిక, సిరి, మణికంఠ, చరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.కె క్యాటరింగ్,

# వాసంశెట్టి ఆధ్వర్యంలో భారీ ప్రసాద వితరణ

-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మంచు శివలింగం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక గోకవరం బస్టాండ్ శివ జ్యోతి థియేటర్ వద్ద ఎస్ఆర్ కె క్యాటరింగ్, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధర్ సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు భారీ ఎత్తున అల్పాహారం, ప్రసాదం వితరణ చేశారు. కాకినాడ నుంచి వచ్చిన కళాకారులు తయారు చేసిన మంచు శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్టించి పూజలు చేసిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంచు శివలింగం తో పాటు కూరగాయలతో ఏర్పాటు చేసిన ఆకృతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు అల్పాహార, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు, ఎస్ ఆర్ కె క్యాటరింగ్ అధినేత టి.సతీష్ కుమార్ ప్రారంభించారు. సుమారు 5 వేల మంది భక్తులు బారులు తీరి స్వామివారి ప్రసాదం అల్పాహారాన్ని స్వీకరించారు. వాసంశెట్టి మాట్లాడుతూ ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా ఈ విధంగా మహాశివరాత్రి రోజున భక్తులకు సేవ చేసుకునే కార్యక్రమం రావడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.


# దేవీచౌక్‌లో భక్తి శ్రద్ధలతో లక్ష కుంకుమ పూజలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక దేవీచౌక్ సత్య రెస్టారెంట్ ఎదురుగా ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష గాజులు, లక్ష కుంకుమ, లక్ష పసుపు, లక్ష పుష్పాలు, లక్ష ఫలాల నోము కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ దంపతులతో పాటు కొత్త వారి కుటుంబం, యలమర్తి వారి కుటుంబ సభ్యులు, మురళీ ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శివ పార్వతులకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం మహిళలకు గాజులు, కుంకుమ, పసుపు, పుష్పాలు, పండ్లు పంపిణీ చేసారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పెద్దఎత్తున భక్తులు రావడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు.

# వెన్నుపూస వంకర్లుకు విజయవంతంగా శస్త్ర చికిత్స..

నిర్వహించిన వేదా స్పైన్ సెంటర్ డాక్టర్ తేజో ఫణీంద్ర



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వెన్నుముక వంకర్లు వచ్చిన 14 ఏళ్ళ బాలిక దీవెనకు శనివారం వేద ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాక గ్రామానికి చెందిన రాజశేఖరరావు, దుర్గా భవానీల కుమార్తె దీవెన 8వ తరగతి చదువుతుంది. జన్యుపరంగా వెన్నుముక వంకర్లు తో ఇబ్బందులు పడుతుంది. ఆమెకు వేద ఆసుపత్రి(స్పైన్ సెంటర్)లోని వైద్యులు డాక్టర్.తేజో ఫణీంద్ర (వెన్నుముక నిపుణులు) పరీక్షించి ఆపరేషన్ నిర్వహించారు. ఐడియోపాథిక్ సిలియోసిస్ (వెన్నుపూస) వంకరుకు సుమారు 7 గంటల పాటునిర్విరామంగా శ్రమించి ఆపరేషన్ చేసి వంకర్లును సరిచేశారు.ఈ శస్త్రచికిత్సలో వేద హాస్పిటల్స్ (స్పైన్ సెంటర్) డాక్టర్ తేజో ఫణీంద్ర , డాక్టర్.రామ కిషోర్ ,డాక్టర్ .ప్రదీప్ తో పాటు మరో ఎనిమిది మంది, సాంకేతిక సిబ్బంది, పాల్గొన్నారు. ఈ అరుదైన ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్యులు, వైద్య సిబ్బంది,దీవెన తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# శివ భక్తులకు పులిహోర, మజ్జిగ వితరణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శివరాత్రి పురస్కరించుకొని గోదావరి పుణ్య స్థానాలు ఆచరించడానికి వచ్చినటువంటి శివ భక్తులకు స్థానిక ఆర్యాపురం దుర్గమ్మ గుడి వద్ద శివరాత్రి సందర్భంగా ఫ్రెండ్స్ టీం దాతలు ఏడుకొండలు ( గురూజీ), పట్నాల వీరబాబు,మురళి, ఫణి కిరణ్,శ్రీనివాస వర్మ,అశోక్ కుమార్, వెంకటేష్ ఆధ్వర్యంలో 5000 మంది శివభక్తులకు పులిహార, మజ్జిగ శివ ప్రసాదం అందించారు. దాత పట్నాల వీరబాబు మాట్లాడుతూ,ఈ మహా శివరాత్రి పర్వదినాన్ని అనేక మంది భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాం,నేడు మనం చేసే వితరణ మన పెద్దలు పేరు చెప్పి,ఆ పరమాత్ముని శివుని తలచుకుంటూ చేస్తున్నాం,రాజమహేంద్రవరం ప్రజలకు దయాగుణం ఎక్కువ సామాజిక కార్యక్రమాల్లో ముందు ఉంటారు, ఈ శివుని కరుణా కటాక్షాలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వీరబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ టీం తదితరులు సహకారాన్ని అందించారు.

# స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ప్రసాదం సమర్పణ



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా మజ్జిగ వితరణ చేస్తున్న. స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సెల్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ ఆదివారం ఉదయం ధవలేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ధవలేశ్వరం రథం వీధిలో భక్తులకు ముత్యాల పోసికుమార్ సత్యా దంపతులు మజ్జిగ సమర్పణ చేశారు.ఈ సందర్భంగా భక్తులు ఎంతో ఆనందంగా మజ్జిగను ఆరగించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ తరపున మరిన్ని ముందుకు తీసుకు వెళ్ళటానికి దాతలు సహకరించాలని ముత్యాల పోసికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు కె.వి.ఆర్ సాగర్,వాసవి దంపతులు పాల్గొని భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలివెల వీరేష్,ఏలూరి అబ్బన్న,మట్టపర్తి నాగరాజు పాల్గొన్నారు.

# బూడిద శరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

శివుని విగ్రహ నమూనా పలువురు భక్తులను ఆకర్షించింది





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర గోదావరి స్నానం ఆచరించడానికి వచ్చిన భక్తులకు ఆదివారం స్థానిక 32వ వార్డు జాంపేట వద్ద ఆ వార్డు వైసిపి అధ్యక్షులు , బిసి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. సుమారు వెయ్యిమంది భక్తులకు వెజ్ బిర్యాని, మిల్ మేకర్, బంగాళ దుంప కూర వడ్డించారు.మంచినీరు, మజ్జిగ ప్యాకెట్ లు అందజేశారు.మాజీ ఎంపి, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్, రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, సిటిఆర్ ఐ భాస్కర్ లు పాల్గొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి శరత్ కుమార్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్ళగా ప్రతి యేట మహా శివరాత్రి భక్తులకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రాము, పాలూరి శ్రీను, రవి, చామర్తి శశిధర్ కుమార్, విజయలక్ష్మి, షణ్ముఖ్, కటకం రాజేశ్వరరావు, ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
సోమవారం, 16 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com



వృద్ధాప్యంలో తల్లిదండ్రులను

# పట్టించుకోకపోవడం దారుణం

**ఇది మానవత్వం లేని కన్నబిడ్డలు రాసిన మరణశాసనం కాగలదు**
**మనోవేదన తీర్చగలిగేది కుటుంబ సభ్యులేనని గ్రహించాలి**
**జన్మదినోత్సవంలో సుంకవిల్లి సత్తిరాజు వ్యాఖ్యలు**
**కృష్ణంపాలెం వృద్ధాశ్రమంలో అన్నదానం**



**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** తూరుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం, కృష్ణంపాలెంలోని అనాథ వృద్ధాశ్రమంలో సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరాజు మాట్లాడుతూ, ఎవరూ లేని అనాథలు కొందరైతే, అందరూ ఉండి కూడా మరికొందరు అనాథల్లా జీవిత చరమాంకాన్ని మనోవేదనతో ముగిస్తున్నారని విచారం వ్యక్తం చేసారు. వృద్ధుల కష్టాల కడగండ్లకు, కన్నీటి వెతలకు విధి కారణం కాదని, ఇది మానవత్వం లేని కన్న బిడ్డలు రాసిన మరణ శాసనం అని అభివర్ణించారు. ఆశ్రమాలు అన్నం పెట్టి ఆదరించగలవని, మనో వేదన తీర్చగలిగేది కేవలం తమ కుటుంబ సభ్యులేనని సత్తిరాజు స్పష్టంచేరు. ములుకుల్లాంటి మాటలతో వేధించి, తల్లిదండ్రులను భౌతిక దాడులతో హింసించి, వృద్ధాప్యంలో నిర్దాక్షిణ్యంగా ఇంటి నుండి గెంటడం అమానుషత్వమని సత్తిరాజు పేర్కొన్నారు. కని పెంచిన పెద్దల పట్ల నిరాదరణ, నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం ప్రదర్శించడం అవాంఛనీయమని, వృద్ధులను మానసిక క్షోభకు గురిచేయడం మహా పాపమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబ వ్యవస్థలు ఏర్పడడం,ఉద్యోగాల రీత్యా కన్న బిడ్డలు ఇతర ప్రాంతాల్లో స్థిరపడడం వల్ల వృద్ధాప్య దశలో తల్లిదండ్రులు అనేక అగచాట్లు పడుతున్నారని, ఒంటరి కుటుంబాలు మరింత బాధపడుతున్నాయని సత్తిరాజు ఆవేదన వ్యక్తం చేసారు. దాతల సహకారం, మానవత్వం అనాథలకు అభాగ్యులకు కొండంత అండగా తోడ్పాటునందించడం హర్షదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశ్రమ ట్రస్టీ జి.శ్యామాలా దేవి, పలువురు ఆశ్రమ నివాసితులు సుంకవల్లి సత్తిరాజును అభినందిస్తూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆదిత్య వాలంటీర్లు

# భక్తులకు సహాయ సహకారాలు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా ఉమా మార్కండేయ స్వామి, గుడి కోటిలింగాల దేవస్థానం, దేవీచౌక్ శివాలయం దేవస్థానం, జ్ఞాన సరస్వతి ఆలయం, పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్, వద్ద ఆదిత్య ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం నుండి వివిధ సేవల్లో పాల్గొని విచ్చేసిన భక్తులకు సహాయ సహకారాలు అందించి యున్నారు. ఈ కార్యక్రమం అంతాఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్.జి.వి.ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్.బి. హెచ్. వి. రమాదేవి, పర్యవేక్షణలో నిర్వహించినందుకు ఆదిత్య కళాశాలలో డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి వాలంటీర్స్ ని ప్రోగ్రాం ఆఫీసర్స్ పాలకొండ సాయిని, బేటి విమల, బి కిరణ్ కుమార్ లను అభినందించి వారికి ఆశీస్సులు తెలియజేశారు.

స్నేహ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో

# భక్తులకు అన్న సమారాధన

**15 సంవత్సరాలుగా నిరాటంకంగా స్నేహ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు ఆధ్వర్యంలో పలు సేవలు**
**రెండు వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ**








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా స్నేహ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. స్థానిక కంబాల చెరువు లలిత జ్యువెలర్స్ సమీపంలోని మునిసిపల్ కాంప్లెక్స్ వద్ద స్నేహ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 2 వేల మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు మహంతి ప్రకాష్, బ్రహ్మం, శేఖర్, ప్రసాద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కాలంగా మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది కూడా అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించామని అన్నారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా అన్నదాన కార్యక్రమం జరగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు మహంతి ప్రకాష్ , బ్రహ్మం, శేఖర్, ప్రసాద్, మణికంఠ, మహంతి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో కన్నులపండుగగా మహా శివరాత్రి వేడుకలు

**మధ్యాహ్నం 3 గంటల వరకు 1.31 లక్షల మంది పుణ్య స్నానాలు - కమిషనర్ రాహుల్ మీనా**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి వేడుకలు నగరవ్యాప్తంగా కన్నులపండువగా కొనసాగుతున్నాయి. వేలాదిగా తరలివస్తున్న భక్తులతో ఉదయం 4 గంటల నుంచే ఘాట్ లన్నీ జనసంద్రంలా మారిపోయాయి. ఘాట్‌ల చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ..కమిషనర్ రాహుల్ మీనా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ.. అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 10 ఘాట్ లలో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమగ్ర భద్రతా చర్యల నడుమ 1.31 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు కమిషనర్ వెల్లడించారు. అత్యధికంగా ఉదయం 9 గంటల నుంచి 10 గంటల నడుము 16,410 మంది కోటిలింగాల ఘాట్, పుష్కర ఘాట్‌లలో పుణ్య స్నానాలు ఆచరించటం జరిగిందన్నారు. రానున్న పుష్కరాలకు ఓ ట్రయిల్ రన్‌లా AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈ గణాంకాలను సేకరించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ఘాట్‌ల వద్ద పోలీస్, కమాండ్ కంట్రోల్ బృందాల సమన్వయంతో భక్తుల పుణ్య స్నానాలు శాంతియుతంగా జరుగుతున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, డ్రోన్లు ఉపయోగించినట్లు చెప్పారు. చిన్న పిల్లలకు డిజిటల్ ట్యాగ్ వేయటం ద్వారా తప్పిపోయిన ముగ్గురు చిన్నారులను వెనువెంటనే గుర్తించటం జరిగిందన్నారు. ఇందుకోసం 77 మంది వాలంటీర్లు పనిచేస్తున్నట్లు చెప్పారు. అలాగే 1,200 మంది నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు.









# మహాశివరాత్రి భక్తులకు పులిహోర పంపిణీ చేసిన మార్గాని భరత్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 14వ వార్డు సిమెంట్రిపేట జంక్షన్ బాబు జగజ్జీగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ బొమ్మన్నులు వద్ద వైఎస్ఆర్సీపీ వార్డు ఇంచార్జి జొన్నాడ విల్సన్,వారి బృందం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు పులిహోర ను జాతీయ అధికార ప్రతినిధి,మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా పంపిణీ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ,మా కార్యకర్తలు,మా వార్డు పెద్దలు అందరూ సహకారం తో మేము ఈసేవా కార్యక్రమం నిర్వహించాము,వార్డులో ఇక నుంచి వైఎస్ఆర్సీపీ తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబోతున్నాను,సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నేతలు పితా రామకృష్ణ,మార్గాన రాము, కొమ్ము యేసు,వార్డు యువత జొన్నాడ రాకేష్, మోహన్,బుద్దాల కుమార్, చింతాడ సురేష్, మోర్త రాజు,తోట బుజ్జి,బోను పండు, మహేష్,చిరంజీవి, కిల్లంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలి

**చాలీచాలని పెన్షన్‌తో జీవిస్తున్న విద్యుత్ ఉద్యోగులు - విద్యుత్ ఉద్యోగులకు జీపిఎఫ్ పెన్షన్ ఇవ్వాలి**
**- విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి జేపీసీ డిమాండ్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ ఉద్యోగులకు పాత జి పి ఎఫ్ పెన్షన్ విధానం అమలు చెయ్యాలని విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి జేఏసీ చైర్మన్ వి.వి.ఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రి మోరంపూడి సెంటర్లో గల విద్యుత్ ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల జి పి ఎఫ్ పెన్షన్ ఆశావాహుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ వివిఎస్ నాగేశ్వరరావు, సెక్రెటరీ బి ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో 1 ˘21999 నుండి 31 .082004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత జి పి ఎఫ్ పెన్షన్ విధానం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాలుగా పాత జి పి ఎఫ్ పెన్షన్ విధానం అమలు చెయ్యాలని విద్యుత్ సంఘాలు డిమండ్ చేస్తున్నామని తెలిపారు. జిపిఎఫ్ పెన్షన్ విధానం అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మంది విద్యుత్ ఉద్యోగులకు నష్టపోతున్నారని అన్నారు. వి పి ఎస్ ఈ˘బి ని 1999 లో కంపెనీలుగా విడదీసినప్పుడు ఒక తప్ప జరిగిందని అన్నారు . ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పటివరకు జి పి ఎఫ్ ఉన్నాకూడా 2004 తరువాత ప్రభుత్వం లో సి పి ఎస్ కు వెళ్లారని తెలిపారు.1˘21999 నుండి 31 .082004 మధ్య నియమితులైన విద్యుత్ ఎంప్లాయిస్ కు పాత పెన్షన్ కల్పించాలని అనేక సంవత్సరలుగా విద్యుత్ జె ఎ సి పోరాడుతుందని వివరించారు. నేపద్యములో ప్రభుత్వం ఇటీవల ఒక కమిటని వేశారని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించడం వల్ల ప్రభుత్వానికి భారంగా మారుతుందని తమ డిమాండ్ ను ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి భారం కాకుండా ఇప్పటివరకు ఉన్న పాస్ట్ లయబిలిటీ ని ఎంప్లాయిస్ కట్టుకొనే విదముగా ను, భవిష్యత్తులో కట్టవలసిన లయబిలిటీ ని యజమాన్యము కట్టే లాగా గత అక్టోబరు లో సమ్మె విరమించే సమయం లో రెండు నెలలలో చేస్తామని వ్రాత పూర్వక హామీ ఇచ్చారని తెలిపారు. నాలుగు నెలలు దాటినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని వెంటనే విద్యుత్ సంస్థలలో 1-2-1999 నుండి 31-08-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత జి పి ఎఫ్ పెన్షన్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో సంస్కరణలు చేసిన అప్పటి, ఇప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని అప్పుడు జరిగిన తప్పును సరిచేసివిద్యుత్ సంస్థలలో 1-2-1999 నుండి 31-08-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత జి పి ఎఫ్ పెన్షన్ విధానం ను ఆమలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో విద్యుత్ ఉద్యోగుల జిపిఎఫ్ సాధన సమితి జేఏసీ నాయకులు రమణబాబు, ఐ,నాగేశ్వరరావు, మురళి, శివప్రసాద్, వివిధ జిల్లానుండి అధిక సంఖ్యలో జి పి ఎఫ్ పెన్షన్ ఆశావహులు హాజరయ్యారు.

# నల్లమందు సందులో శివరాత్రి మహోత్సవాలు

**10 వేల మంది భక్తులకు మహా అన్నసమారాధన**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక నల్లమందు సందు వర్తకులు, ఫ్రెండ్స్ సర్కిల్, గంటాలమ్మ గుడి వీధి వర్తకుల ఆధ్వర్యంలో 19వ మహాశివరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి పరమ శివుడికి ప్రత్యేక విశిష్ట పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ ఎత్తున మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు రౌతు సూర్య ప్రకాశరావు ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు 10 వేల మందికి అన్నదానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దొండపాటి జయ సింహ బాబు, దొండపాటి సత్యంబాబు, వాకచర్ల కృష్ణ, నీలలం గణపతి, మామిడిపల్లి రామ కృష్ణ, బెంగాళి బాబీ, కమిటీ తరపున అందనాపల్లి సత్యనారాయణ, మాకాని లక్ష్మణరావు, ఆటో శ్రీను, జున్నూరి దొరబాబు, కె.హరి, ఆళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి భక్తులకు

# బీఎంపీ అసోసియేషన్ ఉచిత సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శ్రీ ఉమా మార్కండేయస్వామి ఆలయం వద్ద ది ఏపి స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం నగర శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఔషధ సేవా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ మదన్ సింగ్ రాజ్ పురోహిత్, రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభించారు. సంఘ రాష్ట్ర గౌరవసలహాదారులు ఆకాశం గౌరీష్ బాబు, రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్కె ఇమామ్, జిల్లా కార్యదర్శి డి.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎం.వి.వి. సత్యనారాయణ, రూరల్ కోశాధికారి ఈశ్వర్ ప్రభు దంపతులు, అర్బన్ కమిటీ ఉపాధ్యక్షులు డి.గౌరీ శంకరరావు, ఆర్.ఆదినారాయణ,సిహెచ్. గోవింద రాజులు, జి.వి.రమణ, వి.ఉమా మహేశ్వరి, పి.మహాలక్ష్మి, బి.వి. ఎన్.కె. కుమారి, బంగారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన 620 భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందించారని అర్బన్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి వి. బాలకృష్ణ, వివి ప్రసాద్ బాబు, వి. శివ శంకర్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# నవ్వుల రేడు రాజబాబు 43వ వర్ధంతి

**- రాజమహేంద్రవరంలో ఘన నివాళులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రఖ్యాత హస్య నటుడు, నవ్వుల రేడు రాజబాబు 43వ వర్ధంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజబాబు మేనల్లుడు బిఎస్ఎన్ఎల్ వాసు, మిత్రబృందం ముసిని వెంకటేశ్వరరావు (బాబులు), కే.లక్ష్మీనారాయణ (బాబి), గోబేరు గణేష్, పట్నాయక్, కట్టా చంద్రరావు, కణితి సుందరం, మల్లు శ్రీనివాసరావు తదితరులు రాజబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1936వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో పుణ్యమూర్తుల ఉమామహేశ్వరరావు, వెంకట రవణమ్మ దంపతులకు రాజబాబు జన్మించారు. రాజబాబు పూర్తి పేరు పుణ్యమూర్తుల అప్పలరాజు. ఆయన చదువుకునే సమయంలో బుర్రకథ నేర్చుకుంటూ ఇంటర్మీడియేట్ పూర్తయిన తరువాత ఉపాధ్యాయ శిక్షణ కోర్సు పూర్తి చేసి కొద్దికాలం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ నాటకాల్లో పాలు పంచుకునేవారు. ఒకసారి నాటకంలో రాజబాబును చూసిన గరికిపాటి రాజారావు సినిమాల్లో చేరమని ఉత్సాహపరిచారు. దాంతో చెప్పా పెట్టకుండా 1960లో మద్రాసు చేరుకున్నారు. అప్పుడు పూట గడవడం కష్టంగా ఉన్న సమయంలో అడ్డాల నారాయణరావు పిల్లలకు ట్యూషన్లు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్న సమయలో హాస్యనటుడు రేలంగి సమాజం చిత్రంలో అవకాశం వచ్చింది. ఆ తరువాత చిత్రాల్లో నటిస్తూనే నాటకాలు కూడా వేసేవారు. జగపతి ఫిలింస్ విబి రాజేంద్ర ప్రసాద్ అంతస్తులు చిత్రంలో నటించినందుకు మొట్టమొదటి సారిగా 1300 రూపాయల పెద్ద మొత్తం పారితోషికంగా పొందారు. ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకునే అవసరం లేకుండా వరుసగా ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించిన పెద్ద చిత్రాల్లో నటించి హీరోలతో సమానంగా పారితోషికం అడిగే స్థాయికి వెళ్ళేరు. తన చిత్రాల్లో నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించే రాజబాబు నిజ జీవితంలో గొప్ప తాత్విక ఆలోచన గలవారు. తన పుట్టిన రోజు సందర్భంగా పాతతరం నటుల్ని, నటీమణుల్ని సత్కరించేవారు. రాజబాబు ఏడుసార్లు ఫిలింఫేర్లు అవార్డు పొందిన మొట్టమొదటి హాస్య నటుడు. ఆయన జీవితంలో మొత్తం తొమ్మిది ఫిలింఫేర్ అవార్డులు, మూడు నంది బహుమతులు అందుకున్నారు. రాజబాబు ఎంతో మంది విద్యార్థులను డిగ్రీ చదివించి విద్యావంతులుగా తయారు చేసారు. చాలా మంది పేద కుటుంబాలకు వివాహాలు చేసారు. రాజమండ్రిలో పారిశుద్ధ్య కార్మికులకు స్కావెంజర్స్ కాలనీ, కోరుకొండలో జూనియర్ కాలజీ కట్టించారు. రాజబాబు చిన్న వయసులో అంటే 47 సంవత్సరాలకే తెలుగు సినీ అభిమానుల్ని శోక సంద్రంలో ముంచి స్వర్గస్తులయ్యారని ఆయన సోదరుడు బాబి చెప్పారు. ఈరోజు తమ్ముడు బాబీ ఆధ్వర్యంలో ఆయన మిత్రబృందం బాబులు, అభిమానులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాహన చోదకులకు పండ్లు పంపిణీ చేశారు.

టీకే ఆధ్వర్యంలో

# భక్తులకు పులిహోర పంపిణీ

**- మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**
**- అధికారుల పనితీరుకు విశ్వేశ్వరరెడ్డి ప్రశంసలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సీతంపేట వాటర్ ట్యాంకులు ఎదురుగా ఉన్న తేతలి కనికిరెడ్డి బస్టాండ్ వద్ద గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు, రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.కే.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది గోదావరి రేవుల్లో భక్తులకు అధికార యంత్రాంగం మంచిగా ఏర్పాట్లు చేసారని ప్రశంసించారు. అయితే వచ్చే ఏడాది జరిగే గోదావరి మహా పుష్కరాలకు ట్రయల్ రన్‌గా ఈ శివరాత్రి వేడుకలను భావించడం మంచి పరిణామమన్నారు. అయితే గోదావరి స్నానఘట్టాలకు సమీపంలో భక్తులకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తే ఇంకా బాగుండేదన్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారన్నారు. వారికి తమ వంతుగా ప్రతీ ఏడాది పులిహోర, మంచినీరు వితరణ చేసామన్నారు. ప్రతీ ఒక్కరు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా దూర గ్రామాల నుంచి వస్తున్న భక్తులకు మరింతగా మేలు జరుగుతుందని టీకే అన్నారు. అధికారులు వచ్చే ఏడాది జరిగే పుష్కరాలకు ఇప్పటి నుంచే అన్ని శాఖలను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా కలెక్టర్‌తో పాటు కమీషనర్, ఎస్పీ, ట్రాఫిక్ డిఎస్పీ, ఇతర అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు ఎస్.వి.వి. రెడ్డి, వింజమూరి భాస్కరరావు, చుక్క ఏసు ప్రసాద్, శ్రీను, సతీష్, వరప్రసాద్, రమణ, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన పడితిని గోవిందుకు అనారోగ్య రీత్యా ముందస్తు వైద్య సహాయం నిమిత్తం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ను కోరగా వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.4,00,000/- ల ఆర్థిక సాయం అందేలా చేశారు.వాటికి సంబంధించిన పత్రాలను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటి కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



# డార్లింగ్ ఇదెప్పుడు చేశాడు..!

## పుట్టింది పడుకోడానికి కాదు బే.. అంటూ ప్రభాస్ ఇన్ స్టా రీల్

రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ చేసిన సినిమాలు చేస్తుంటే మెంటలెక్కుతుందిగా.. గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తున్నాడు ప్రభాస్. సలార్, కల్కి సినిమాలు ఇచ్చిన హిట్ తో ప్రభాస్ స్పీడ్ పెంచేశాడు. ఇటీవలే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది. పాన్ ఇండియా హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బాహుబలి సినిమాలంటే ముందు ప్రభాస్ టాలీవుడ్ టాప్ హీరో.. బాహుబలి సినిమా తర్వాత ప్రభాస్ క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. పాన్ ఇండియా స్టార్ అయ్యిపోయాడు. విదేశాల్లోనూ ఫ్యాన్స్ ను సొంతం చేసుకున్నాడు. జపాన్ లాంటి దేశంలో ప్రభాస్ కు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక బాలీవుడ్ లో ప్రభాస్ సినిమాలకు సపరేట్ క్రేజ్ ఏర్పడింది. సాహో సినిమా అక్కడ భారీ వసూళ్లను సాధించింది. ప్రభాస్ సలార్, కల్కి సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నాడు. ఇటీవలే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాలు మధ్య విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇదిలా ఉంటే ప్రభాస్ ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. తన సినిమాకు సంబందించిన విశేషాలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నాడు డార్లింగ్. ఇదిలా ఉంటే ప్రభాస్ ఇన్ స్టా గ్రామ్ లో రీల్ చేసిన విషయం ఎవరికైనా తెలుసా.? అవును ప్రభాస్ కూడా ఇన్ స్టాలో ఓ రీల్ చేశాడు. వేరే హీరో డైలాగ్ కు వీడియో చేశాడు. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రభాస్ కు పూరిజగన్నాథ్ ఫ్యామిలీకి మంచి అనుబంధం ఉన్న విషయంతెలిసిందే. పూరిజగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరి ప్రభాస్‌తో చాలా క్లోజ్‌గా ఉంటాడు. ఆ మధ్య ఆకాష్ నటించిన రొమాంటిక్ సినిమా కోసం ప్రభాస్ హీరో, హీరోయిన్‌ను ఇంటర్వ్యూ చేశాడు. ఆ తర్వాత రొమాంటిక్ సినిమాలోని ఓ డైలాగ్ ను ఆకాష్ తో కలిసి రీల్ చేశాడు ప్రభాస్. "పుట్టింది పడుకోడానికి కాదు బే.. పోయాక పాడుకోరా ఎవడడిగాడు" అనే డైలాగ్ ను రీల్ చేశాడు ప్రభాస్. ఈ వీడియో సోషల్ మీడియాలో మరోసారి వైరల్ అవుతుంది. అన్న చేసిన ఫస్ట్ రీల్ అంటూ అభిమానులు ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ వీడియోకు డార్లింగ్ ఫ్యాన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు.

## అప్పుడు కుర్రాళ్ల ఫేవరెట్..

# తెలుగులో తోపు యాక్టర్..


11 ఏళ్లకు రీఎంట్రీ ఇస్తున్న టాలీవుడ్ హీరోయిన్..



ఒకప్పుడు తెలుగులో తమ అందం, అభినయంతో ఆకట్టుకున్న తారలు చాలా మంది ఉన్నారు. తక్కువ సమయంలోనే తమదైన ముద్ర వేశారు. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడు ఓ హీరోయిన్ దాదాపు 11 ఏళ్లకు సినీరంగంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ఒకప్పుడు తెలుగులో తోపు హీరోయిన్. అప్పట్లో కుర్రాళ్ల ఆరాధ్య దేవత. పవన్ కళ్యాణ్, రవితేజ వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైంది. ఇప్పుడు దాదాపు 11 ఏళ్లకు రీఎంట్రీ ఇస్తుంది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మీరా జాస్మిన్. దక్షిణాదిలో తోపు హీరోయిన్. ఫిబ్రవరి 15, 1982న కేరళలో జన్మించారు. అందం, అభినయంతో సినీరంగంలో తనదైన ముద్ర వేసింది. 2001లో "సూత్రధరన్" చిత్రంతో తన కెరీర్‌ను ప్రారంభించింది. 2003లో విడుదలైన "కస్తూరిమాన్" చిత్రంతో ఆమెకు నిజమైన గుర్తింపు వచ్చింది. ఈ చిత్రం ఆమెను రాత్రికి రాత్రే స్టార్‌గా మార్చింది. తెలుగులో భద్ర, గుడుంబా శంకర్ వంటి చిత్రాలతో తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది."పదం ఒన్ను: ఒరు విలాపం" చిత్రంలో తన అద్భుతమైన నటనకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డును అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించింది. అయితే పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైన ఆమె ఇటీవలే రీఎంట్రీ ఇచ్చింది.11 సంవత్సరాల తర్వాత ఆమె తమిళ సినిమాకు రీఎంట్రీ ఇచ్చింది. ఆమె దుబాయ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనిల్ జాన్ టైటస్‌ను వివాహం చేసుకుంది. అయితే ఇప్పటివరకు తన వైవాహిక బంధం గురించి బయటపెట్టడం లేదు.

# పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. సూపర్ 8 చేరిన సూర్యసేన

టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగించింది. తాజాగా ఆదివారం కొలంబో మైదానంలో జరిగిన మ్యాచ్ లో భారత జట్టు ఘన విజయం సాధించి, ప్రపంచకప్ లో తన ఆధిక్యతను 8 విజయాలకు పెంచుకుంది. 176 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్థాన్ 18 ఓవర్లకు 114 పరుగులకు ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్ పాకిస్థాన్‌ను 61 పరుగుల తేడాతో ఓడించింది. టోర్నమెంట్ చరిత్రలో పరుగుల పరంగా పాకిస్థాన్‌పై భారత్ సాధించిన అతిపెద్ద విజయం ఇది. ఈ విజయంతో, భారత జట్టు సూపర్ 8 రౌండ్‌కు అర్హత సాధించింది. వరుసగా మూడు విజయాలతో ఆ జట్టు గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.ఆదివారం కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో 176 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. ఉస్మాన్ ఖాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ తరఫున జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, హార్దిక్ పాండ్యా తలా రెండు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు, టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 40 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 32 పరుగులు చేశాడు. సైమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు.




**భారత్** : అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

**పాకిస్థాన్** : సయీమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ అఘా(కెప్టెన్), బాబర్ ఆజం, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్, ఫహీమ్ అష్రఫ్, ఉస్మాన్ ఖాన్(కీపర్), షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ తారిఖ్.



# హాఫ్ సెంచరీతో ఇషాన్ విధ్వంసం.. చరిత్ర సృష్టించిన ఛోటా ప్యాకెట్..

టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. 6.3 ఓవర్లలో భారత్ ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ క్రీజులో ఉన్నారు. వారు ఇప్పటికే యాభై పరుగులు సాధించారు. ఇషాన్ 27 బంతుల్లో యాభై పరుగులు సాధించాడు. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్ జం పాకిస్తాన్ టి20 ప్రపంచ కప్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. 6.3 ఓవర్లలో భారత్ ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ క్రీజులో ఉన్నారు. వారు ఇప్పటికే యాభై పరుగులు సాధించారు. ఇషాన్ 27 బంతుల్లో యాభై పరుగులు సాధించాడు. అబ్రార్ అహ్మద్ బౌలింగ్ లో ఇషాన్ కిషన్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. ఈ ఫోర్లు కిషన్ వరుసగా రెండో అర్ధ సెంచరీని సాధించడానికి సహాయపడ్డాయి. అయితే, 77 పరుగులు తర్వాత పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో ఇషాన్ 10 ఫోర్లు, 3 సిక్స్ లు బాదాడు. పొట్టి ఫార్మాట్‌లో పాకిస్థాన్‌పై భారత జట్టు తరపున విరాట్ కోహ్లీ రెండు అత్యధిక స్కోర్‌లను కలిగి ఉన్నాడు. 2022లో 82, 2012లో 78లో చేశాడు.

పాకిస్తాన్ / భారతదేశం తరపున అత్యధిక టీ20 వ్యక్తిగత స్కోర్లు..

1. విరాట్ కోహ్లీ - 82 (మెల్బోర్న్, 2022)
2. విరాట్ కోహ్లీ -78 (కొలంబో, 2012)
3. ఇషాన్ కిషన్ 77 (కొలంబో, 2026)
4. గౌతమ్ గంభీర్ -75 (జోహన్నెస్‌బర్గ్, 2007)
5. అభిషేక్ శర్మ - 74 (దుబాయ్, 2025)

మొదటి ఓవర్ చివరి బంతికి సల్మాన్ అలీ ఆఘాకు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ డకౌట్ అయ్యాడు.

టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ కు మిశ్రమ ఆరంభం లభించింది. జట్టు అభిషేక్ శర్మను ఒక పరుగుకే కోల్పోయింది. ఆ తర్వాత, ఇషాన్, తిలక్ వర్మ జోడీ పవర్ ప్లేలో జట్టును 50 పరుగులు దాటించింది. అలాగే యాభై పరుగుల భాగస్వామ్యాన్ని కూడా పూర్తి చేశారు.

భారత్: అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

పాకిస్థాన్ : సయీమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ అఘా(కెప్టెన్), బాబర్ ఆజం, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్, ఫహీమ్ అష్రఫ్, ఉస్మాన్ ఖాన్(కీపర్), షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ తారిఖ్.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com